## భారత పర్యటనకు రానున్న మాల్దీవుల మంత్రి

మాల్దీవుల: మాల్దీవుల విదేశాంగ మంత్రి మూసా జమీర్ భారత్ పర్యటన ఖరారైంది. మే 9వ తేదీన ఆయన భారత్‌కు వస్తున్నారు. ఢిల్లీలోని భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కానున్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య పరమైన విభేధాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. మాల్దీవుల అధ్యక్షుడిగా ముయిజ్జు బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించిన విషయం తెలిసిందే. భారత్‌పై పలువురు మంత్రులు కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇలాంటి సమయంలో మాల్దీవుల నుంచి ఉన్నతస్థాయి అధికారి భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. 9వ తేదీన జరగబోయే భేటీలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతంతోపాటు ప్రాంతీయపరమైన అంశాలను చర్చించనున్నట్లు విదేశాంగ శాఖ ప్రకటనలో తెలిపింది.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :72 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 09-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## భారీ వర్షంతో బాచుపల్లిలో విషాదం..గోడకూలిన ఘటనలో ఏడుగురు మృతి



హైదరాబాద్,మే8: హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. గోడకూలి ఏడుగురు కూలీలు మృతిచెందారు. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలింది. రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఏడు మృతదేహాలను గుర్తించి వెలికితీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతులను తిరుపతిరావు (20), శంకర్ (22), రాజు (25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్ను (4), ఖుషిగా గుర్తించారు. బాచుపల్లిలో గోడకూలిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షంతో ఒక్కసారిగా గోడ కూలినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకురావడం కలకలం రేపింది. బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ వద్ద ఈ మృతదేహాలను గుర్తించారు. బేగంపేట పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## మా టార్గెట్ ఎన్డీయే కూటమి..మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,ఈ ఎన్నికల్లో మా టార్గెట్ ఎన్డీయే కూటమి అని.. ఓట్ల కోసం దేశంలో మతాల మధ్య మోడీ ఎందుకు చిచ్చు పెడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు.

సార్వత్రిక ఎన్నికల్లో తమ పదేళ్ల పాలన వైఫల్యాలను చర్చకు రాకుండా బీజేపీ దేవుళ్లను ముందుకు పెడుతున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా గెలిస్తే ఈ దేశంలో ఎన్నికలే ఉండకుండా చేస్తారని అప్పుడు దేశం మొత్తం బీజేపీ నాయకుల ఆధీనంలోకి వెళ్తుందని ఆరోపించారు. ఈ దేశంలో 25 కోట్ల జనాభా ఉన్న ముస్లింలలో అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, అనేక మంది ముస్లింలు ఆర్మీలో ఉండి దేశం కోసం ప్రాణాలు విడిచిన వారు ఉన్నారన్నారు. ఓట్ల కోసం, అధికారం కోసం ఎందుకు వారిని ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. 25 కోట్ల మంది ప్రజలు రోడ్లమీదకు వస్తే ఏం జరుగుతో తెలుసా? అని ప్రశ్నించారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు. తెలంగాణలో తమ టార్గెట్ 15 సీట్లు అని కనీసం 14 స్థానాల్లో జయకేతనం ఎగురవేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ను ఎంత పెద్ద శిక్ష విధించిన తప్పులేదన్నారు. కాళేశ్వరం నుంచి లిక్కర్ వరకు అన్నింటిలో కేసీఆర్ కుటుంబం అవినీతికి పాల్పడ్డారని కేసీఆర్ బంధువులలో ఎవరూ రూ.15 కోట్లకు తక్కువ లేరని ఆరోపించారు. సంతోష్ రావు బినామీల పేరుతో టానిక్ వైన్ షాప్ పెట్టి భారీగా అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు.

జూన్ 5న కాంగ్రెస్‌లోకి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..

హైదరాబాద్ : త్వరలో బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందని, జూన్ 5వ తేదీన 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ 25 మంది పేర్లు కూడా చెప్పేందుకు తాను రెడీగా ఉన్నానని మంత్రి తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కోమటిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌ను ఎంపీ ఎన్నికల్లో రెండు సీట్లలో డిపాజిట్ తెచ్చుకోమను. చచ్చిన పామును మళ్లీ ఎందుకు చంపడం అని కేసీఆర్‌ను ఉద్దేశించి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. 8 మందిని డమ్మీలను పెట్టి.. బీజేపీని గెలిపిస్తా.. నా బిడ్డ బెయిల్ కు అడ్డం రావొద్దని మోదీతో కేసీఆర్ ఒప్పందం చేసుకున్నాడని కోమటిరెడ్డి ఆరోపించారు. కేసీఆర్ , మోదీ ఇద్దరు ఒక్కటేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరేందుకు 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రెడీగా ఉన్నారని కేసీఆర్ అంటున్నారు. మా కాంగ్రెస్ పార్టీలోకి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. వారంతా జూన్ 5న పార్టీ మారబోతున్నారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లే 25 మంది పేర్లు కేసీఆర్‌ను చెప్పమనండి. ఇప్పుడే నేను కూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చే 25 మంది పేర్లు చెబుతానని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. పదేండ్లు రాక్షస పాలనతో కొట్లాడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రూ. లక్ష కోట్లు ఇచ్చిన ఎమ్మెల్యే కాదు, కార్యకర్త కూడా బీఆర్ఎస్‌లోకి వెళ్లడు. బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అయింది. 75 శాతం మంది కార్యకర్తలు మా పార్టీలోకి వచ్చారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లోకి వచ్చారు. ఆరేడుగురు ఎంపీలు నన్ను సంప్రదించారు. నామినేషన్లు ఉపసంహరణ చేసుకుంటామన్నారు. డిపాజిట్లు కూడా మాకు రావు.. కాంగ్రెస్‌కు సపోర్టు చేస్తామన్నారు. కానీ మేం ఆపాం. ఆ ఆరేడుగురు ఎంపీ అభ్యర్థులు కూడా కాంగ్రెస్‌లోకి వస్తారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రజలకు నమ్మకం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీకి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర ఉంది. 64 మంది ఎమ్మెల్యేలు చెక్కు చెదరరు. డీలిమిటేషన్‌లో భాగంగా వచ్చే సంవత్సరం 154 అసెంబ్లీ సీట్లు అవుతాయి. హైదరాబాద్‌లో 12 సీట్లు పెరుగుతాయి. వచ్చే ఎన్నికల్లో 125 సీట్లు గెలవబోతున్నాం. తనకు పదవులపై ఆశ లేదు.. వచ్చే పదేండ్లు రేవంత్ రెడ్డే సీఎంగా ఉంటారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## టెర్రరిస్టు సంస్థలకు మాతృ సంస్థ కాంగ్రెస్: ఎంపీ అరవింద్



నిజామాబాద్, మే 8 : సంఘ విద్రోహ శక్తులు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వడం చూస్తుంటే ఎన్నికల్లో టెర్రరిస్టులతో పోటీ చేస్తున్నట్లే అనిపిస్తుందని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ప్రకటన ఇందుకు ఉదాహరణగా కనిపిస్తుందన్నారు. పిఎఫ్ఐ, సిమీ, సున్ని ఆర్గనైజేషన్లకు కాంగ్రెస్ మాతృ సంస్థలా మారిందని ధ్వజమెత్తారు. 2001ఒక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్గనైజేషన్ ను 2029 వరకు రద్దు చేసిందన్నారు. దేశ విదేశాల్లో ఉన్న టెర్రరిస్ట ఆర్గనైజేషన్లు కాంగ్రెన్ కు మద్దతు ఇస్తున్నాయన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ కేంద్రం బ్యాన్ చేసిన ప్రమాదకర సంఘాలు, సంస్థలు కాంగ్రెస్ కు మద్దతివ్వడం ఏమిటని ప్రశ్నించాలి. సున్ని ఆర్గనైజేషన్ దేశానికి ఎలాంటి సంబంధం లేకుండా కాంగ్రెస్ కు మద్దతు తెలపడం ఏమిటన్నారు. స్టూడెంట్ ఇస్లామిక్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్ పై 17 టెర్రరిస్ట కేసులున్నాయన్నారు. కేంద్రం గతంలోనే ఈ సంస్థను రద్దు చేసింది. ఇలాంటి సంస్థలు కాంగ్రెస్ కు మద్దతిస్తూ, నిధులు సమకూరుస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తమాషాలు చేసేందుకు పర్యటనలు చేయొద్దని హితవు పలికారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్ని రోజులు పాకిస్థాన్ బలంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశం అతి భయంకరంగా మారే పరిస్థితి ఉందన్నారు. దేశ సంపద పై మొట్ట మొదటి హక్కు ముస్లింలదే అని స్వయంగా మన్మోహన్ సింగ్ ప్రకటించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈసారి ప్రజలు బీజేపీకి 400 సీట్లు ఇవ్వాలి రామ మందిరానికి తాళం పడొద్దు అంటే బీజేపీ గెలవాలని స్వయంగా ప్రధాని చెప్పారని తెలిపారు. ఈ ఎన్నికలు హిందువుల ఉనికి కాపాడే ఎన్నికలు.. హిందువులు కళ్ళు తెరుచుకోవాలన్నారు. ప్రజల్లో మార్పు రావాలని కోరారు. ప్రజా సంక్షేమం మోడీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ, బీజేపీ అధ్యక్షుడు దినేష్ కులచారీ, జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాకు తొలి ప్రాధాన్యత దేశం...



హైదరాబాద్: తెలంగాణప్రజల ఆశీర్వాదం కోసమే ఇక్కడికి వచ్చానని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైందని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలో దించిందని, కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమైందని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ ప్రభావం కరీంనగర్‌లో మచ్చుకైనా కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేములలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడారు. దక్షిణ కాశీ భగవానుడు రాజరాజేశ్వరస్వామికి ప్రణామాలు చెప్పాడు. మీ ఓటుతోనే ఐదు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించను. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలు దెబ్బతిన్నాయని, పదేళ్ల ఎన్‌డిఎ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించి లాభసాటిగా మార్చామని, వ్యవసాయ రంగంలో డ్రోన్లను ప్రోత్సహించామని, టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేశామని తెలియజేశారు. రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకుంటున్నామన్నారు. బిజెపికి దేశమే తొలి ప్రాధాన్యత అయితే కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు కుటుంబమే తొలి ప్రాధాన్యత అని మోడీ విమర్శలు గుప్పించారు. కుటుంబం వల్ల కుటుంబం కుటుంబం కోసం నినాదంతో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పని చేస్తున్నాయని, బిఆర్ఎస్‌తో ఒకటేనని, నాణేనికి కాంగ్రెస్ బొమ్మ బొరుసు వంటివని, కాంగ్రెస్, బిఆర్ఎస్ చేత అవినీతి పార్టీలేనని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయని, మూడు

## అందర్నీ గొడ్డలితో నరికేయండీ...షర్మిల



కడప:కడపలో అవినాష్ రెడ్డి సింగిల్ ప్లేయర్ ఉండాలని వదిన భారతి సూపర్ ప్లాన్ వేశారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆరోపించారు.. అక్కడ ఆయన తప్ప ఎవరూ గెలువకూడదని ఆమె కోరుకుంటున్నారని చెప్పారు.. అందుకే అక్కడ పోటీ చేస్తున్న వారందరినీ గొడ్డలితో నరికివేస్తే , మీరే సింగిల్ ప్లేయర్ గా ఉంటారంటూ షర్మిల ధ్వజమెత్తారు. కడపలో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డిపై వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఓటమి భయంతో అవినాశ్‌రెడ్డి ఊరు దాటేందుకు రెడీ అయ్యారని, దీనికోసం పాస్‌పోర్టులు కూడా సిద్ధం చేసుకున్నారని అన్నారు. ఎంపీగా ఓడితే అరెస్టు తప్పదనే భయంతో అవినాశ్‌రెడ్డి ఉన్నారని, ఫలితాలు వచ్చిన వెంటనే అవినాష్ ఇక ఎపిలో కనిపించబోరని షర్మిల చెప్పారు.

ఏపీ ప్రజల 'మన్‌కీ బాత్' ప్రధాని వినాలి

ఇది ఇలా ఉంటే ప్రధాని నరేంద్ర మోదీకి షర్మిల రేడియో గిఫ్ట్‌గా పంపారు. ఏపీ ప్రజల మన్ కీ బాత్ ఆయన వినాలని కోరారు. ఆయనకు రాష్ట్రంలో అడుగుపెట్టే అర్హత లేదని విమర్శించారు. ఏపీ ప్రజలకు ప్రధాని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు రాష్ట్రాన్ని మోసం చేసి ఎన్నికల కోసం మళ్లీ కపట ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. 10 ఏళ్లలో మోదీ చేసిన మోసాలపై 10 ప్రశ్నలు సంధిస్తున్నట్లు షర్మిల చెప్పారు.

పది అంశాలతో మోడీకి షర్మిల చార్జిషీట్..


పార్లమెంట్ సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా అని హామీ ఇచ్చారు.. ఆ తర్వాత మాట మార్చి మా రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచారు.

జగన్ రివర్స్ టెండరింగ్ ను అడ్డుకోకపోగా పోలవరం ఎత్తు తగ్గించే కుట్రలు చేస్తూ ప్రాజెక్టు వినాశనానికి నాంది పలికారు. నాడు మీరు భూమి పూజ చేసిన 'అమరావతి' పదేళ్ల తర్వాత కూడా నేటికీ నిర్మాణం పూర్తికాలేదు. ప్రజా పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మేద్దామని ప్రయత్నిస్తూ మళ్లీ విశాఖపై దొంగ ప్రేమను ఒలకబోస్తున్నారు. విభజన చట్టంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు.. కడప స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ తదితర హామీలను అమలు చేయకుండా ఏపీకి తీరని అన్యాయం చేశారు. మీ దత్తపుత్రుడు మద్యం సిండికేటు నడుపుతూ కల్తీ మద్యంతో మనుషుల ప్రాణాలు తీస్తున్నా మీలో చలనం లేదు. ఢిల్లీలో కేజ్రీవాల్ ను అరెస్టు చేశారు కానీ ఏపీలో ఎలాంటి చర్యలు తీసుకోలేదేం?దేశంలో ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లను అంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.. రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగుతున్నా, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకోవడంలేదు. ఫిర్యాదులపై ఉలుకూ పలుకు లేకుండా ఏపీ సర్కారును ప్రశ్నించకుండా, చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారు. ఇసుక, మద్యం, ఖనిజాలు, అక్రమ కాంట్రాక్టులు, దొడ్డిదారిలో ఏపీ సర్కారు చేస్తున్న అప్పులపైనా ఎలాంటి హెచ్చరికలూ లేవు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్నా కేంద్రం నుంచి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. అవినాశ్ రెడ్డిని అరెస్టు చేసేందుకు కర్నూలు వచ్చిన సీబీఐ బృందం.. శాంతిభద్రతల సమస్య పేరుతో వెనుదిరిగినా కేంద్ర ప్రభుత్వం మిన్నకుండిపోవడం యావత్ దేశానికే అవమానం. దేశంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ మాటిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీనే మరిచిపోయారు. నిరుద్యోగులను ఘోరంగా మోసం చేశారు.

## తెలంగాణలో టీడీపీ మద్దతు బీజేపీకే

హైదరాబాద్ :తెలంగాణలో బీజేపీ పార్టీ దూకుడు మీదుంది. రీసెంట్‌గా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 8 అసెంబ్లీ సీట్లను గెలిచి మంచి ఊపుమీదున్న భారతీయ జనతా పార్టీ.. సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ నుంచి ఎక్కువ ఎంపీ సీట్లను గెలవాలనే ప్లాన్‌తో ముందుకు పోతుంది. ఇక లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే 400 సీట్లు గెలవాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలో దిగింది. అటు బీజేపీ సొంతంగా 370 ఎంపీ సీట్లు గెలవాలనే టార్గెట్ పెట్టుకుంది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా పలు ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంది. ఏపీలో జనసేన, తెలుగుదేశంతో కలిసి కూటమిగా బరిలో దిగుతోంది. ఇక తెలంగాణలో ఒంటరిగా పోటీకి దిగింది. తాజాగా ఈ లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ బీజేపీకి బేషరతు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించింది. ఇప్పటికే బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలంగాణ టీడీపీ నేతలతో చర్చలు జరిపారు. చర్చల అనంతరం తెలుగుదేశం పార్టీ.. తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించిందని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్ తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. బీజేపీ సీనియర్ నేత చింతల మాట్లాడుతూ%౦%% ఈ ఎన్నికల్లో ఎలాంటి బేషజాలకు పోకుండా.. ప్రతి తెలుగుదేశం కార్యకర్త బీజేపీకి ఓటు వేసే విధంగా కృషి చేయాలని కోరారు. మన ఓటు ఇతరులకు వేస్తే నష్టం తప్ప ఇరువురికి ఎలాంటి లాభం ఉండదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఈ సందర్భంగా చింతల ఆకాంక్షించారు. ఈనెల 10న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం శ్రేణులు మోదీ పాల్గొనే బహిరంగ సభలో పాల్గొనాలని చింతల ఆహ్వానించారు.. కాగా, ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలోని 17 లోక్‌సభ సీట్లకు పోటీ చేస్తోంది. అటు ఏపీలో కూటమిలో భాగంగా 6 సీట్లలో బరిలో ఉంది. మొత్తంగా రెండు ఉభయ రాష్ట్రాల్లో 23 స్థానాల్లో పోటీ చేస్తోంది.

## బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మళ్లీ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి



హైదరాబాద్,వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఉప ఎన్నికల బీజేపీ అభ్యర్థిగా మరోసారి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఈ నియోజవర్గం నుంచి క్రితం సారి జరిగిన ఎన్నికల్లోనూ గుజ్జులనే బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. ఆ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆరెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలువగా, ఇండిపెండెంట్ తీన్మార్ మల్లన్న రెండో స్థానంలో, ప్రొఫెసర్ కోదండరామ్ మూడో స్థానంలో నిలిచారు. ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న పోటీ చేస్తుండగా, బీఆరెస్ నుంచి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కోచింగ్ సెంటర్ల నిర్వాహకుడు అశోక్ పోటీలో ఉన్నారు. మే 9వ తేదీతో నామినేషన్ల స్వీకరణ ఘట్టం ముగియ్యనుండగా, 10న పరిశీలన, 13న ఉపసంహరణ ప్రక్రియ ఉండనుంది. ఉప ఎన్నికల పోలింగ్ మే 27న ఉదయం 8 నుంచి సాయంత్రం నాలుగు వరకు జరుగనుంది. జూన్ 5న కౌంటింగ్ నిర్వహిస్తారు.

### భీమిలి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

విశాఖపట్నం,భీమిలి నియోజకవర్గం మేనిఫెస్టోను మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ఎట్టి పరిస్థితిలో మళ్లీ అధికారంలోకి రాకూడదని కూటమి పనిచేస్తుందన్నారు. వైసీపీని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జూన్ 4న జగన్మోహన్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నారని అన్నారు.

సంపాదకీయం

గురువారం 09-05-2024

# గాజా ప్రకంపనలు

అమెరికాలోని యూనివర్సిటీ క్యాంపస్‌లు విద్యార్థుల నిరసనలతో దద్దరిల్లుతున్నాయి. పాలస్తీనా అనుకూల నినాదాలు మార్మోగుతున్నాయి. గాజా యుద్ధం పేరిట పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించాలని, ఇజ్రాయెల్‌తో అమెరికా కంపెనీలు వ్యాపారాలు మానుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. రెండు వారాల క్రితం ఏప్రిల్ 17న కొలంబియా యూనివర్సిటీలో మొదలైన ఆందోళన దావానలంలా 20కిపైగా యూనివర్సిటీలకు పాకింది. ఆ తర్వాత సరిహద్దులు దాటి ఐరోపా, పశ్చిమాసియా దేశాలకూ విస్తరించింది. విద్యార్థులు చేపట్టిన బైఠాయింపులతో క్యాంపస్‌లు ఉద్రిక్తంగా మారాయి. దీంతో పోలీసు, పారామిలిటరీ బలగాలు బలప్రయోగంతో బైఠాయింపు శిబిరాలను ఖాళీ చేయించారు. ఈ ఉదంతంపై అమెరికాలో పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తమవుతుండటం గమనార్హం. యూదు, ఇస్లామిక్ సమర్థకుల మధ్య గాజా ఓ పెద్ద సమస్యగా మారింది. రెండు శిబిరాలకూ తమతమ బలమైన వాదనలున్నాయి.అమెరికా, ఐరోపా దేశాల్లో గాజా అనుకూల విద్యార్థి ఉద్యమాలు ఆయా సమాజాల్లో చిక్కు సమస్యలు తెచ్చి పెడుతున్నాయి. స్థానిక జనాభిప్రాయంలో ఇది నిట్టనిలువు చీలికలు తెస్తుండటం చర్చనీయాంశమవుతున్నది. ప్రస్తుత పరిస్థితికి నిన్నటిదాకా సంపన్న దేశాలు అనుసరించిన ఉదారవాద శరణార్థి విధానాలు కారణమనే విమర్శలు అంతకంతకూ పెరుగుతున్నాయి. శ్రామిక శక్తి అవసరం, మానవతావాద సహాయం పేరిట ఇబ్బడిముబ్బడిగా శరణార్థులను అనుమతించడం వల్ల సమాజ రూపురేఖలు మారుతున్నాయి. ఖండాంతరాలు దాటిన మతాభినివేశం రాజకీయాలపై ప్రభావం చూపుతున్నది. ఇది అంతిమంగా తీవ్ర జాతీయవాదానికి దారితీయడం మనం చూస్తున్నాం. డొనాల్డ్ ట్రంప్ వంటి మితవాద నాయకులు ఈ ప్రభంజనం ఆసరాగానే ప్రజాదరణ పొందుతుండటాన్ని మనం చూస్తున్నాం. అటు ఐరోపాలోని జర్మనీ సహా అనేక దేశాల్లో రాజకీయాలు శరణార్థుల సమస్య చుట్టే తిరుగుతున్నాయి.గాజా సమస్య ఇలా సమాజాల్లో చీలిక అంశంగా మారడమే కాకుండా మహాయుద్ధానికి మలుపు తిప్పే ట్రిగ్గర్‌లా మారనుందా అనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. గాజా పాలస్తీనీయన్ల తరవున ఇరాన్ పరోక్ష యుద్ధం జరుపుతున్నది. హెజ్బొల్లా, హౌతీల సాయంతో ఇజ్రాయెల్‌ను వేధించే పనులను బాహాటంగానే నిర్వహిస్తున్నది. ఇటీవలే ఇజ్రాయెల్‌తో ఇరాన్ ప్రత్యక్ష ఘర్షణకు దిగడం, ఇజ్రాయెల్ ప్రతిదాడికి పాల్పడటం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను పెంచింది. అదృష్టవశాత్తూ ఆ ఘర్షణ నామమాత్రపు క్షిపణులు, డ్రోన్ల దాడులకు పరిమితం కావడంతో ప్రపంచం ఊపిరి పీల్చుకుంది. ఇజ్రాయెల్ తరఫున ఇరాన్‌పై అమెరికా దాడికి తెగిస్తే తాము చూస్తూ ఊరుకోబోమని రష్యా హెచ్చరించడం ఉద్రిక్తతలను మరింతగా పెంచింది. అటు ఉక్రెయిన్ యుద్ధంలో అణ్వాయుధాల మోహరింపునకు రష్యా సిద్ధమైంది. మరోవైపు ఉత్తరకొరియా సుదూర లక్ష్య క్షిపణులను ఎక్కుపెట్టేందుకు సమాయత్తమవుతున్నది. ఈ నేపథ్యంలో మందుపాతరపై వచ్చిపడే నిప్పురవ్వగా గాజా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అనేక దేశాల్లో అంతర్గత భద్రతా సమస్యగా పరిణమిస్తున్న గాజా సమస్య కట్టడికి ప్రపంచ దేశాలు కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

# కాళేశ్వరాన్ని విస్మరిస్తే.. కరువు కాటేసే!

హైదరాబాద్: 2023 జనవరి 10 నాటికి గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు 173.36 టీఎంసీలు. 2024, జనవరి 10 నాటికి ఇవే ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు 167.24 టీఎంసీలు. గత సంవత్సరంతో పోలిస్తే వర్షాలు పడనిదెక్కడ? ప్రాజెక్టుల్లో నీళ్లు లేనిదెక్కడ? నిరుడు ఇదే గోదావరి బేసిన్‌లో అన్నదాతలు ధాన్యపు సిరులు ఎలా పండించగలిగారు? ఇప్పుడు లక్షల ఎకరాలకు సాగునీరు అందక పంటలు ఎందుకు ఎండిపోతున్నాయి? గత సంవత్సరంతో పోలిస్తే గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు 6.12 టీఎంసీలు మాత్రమే తక్కువగా ఉన్నాయి. గత సంవత్సరం పంటలకు నీళ్లు ఇవ్వడమే కాదు, నిండు వేసవిలోనూ చెరువులు మత్తళ్లు దుంకాయి. ఇప్పుడు ఆ జలసిరుల జాడ లేదు. ధాన్యపు రాశుల గలగలలు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ దుర్భిక్షం ప్రకృతి శాపం కాదు.. మానవ వైఫల్యం.. ప్రభుత్వ వైఫల్యం!గత సంవత్సరం కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో నీటి నిల్వలకు తోడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నుంచి 25.97 టీఎంసీల ప్రాణహిత జలాలను ఎత్తిపోసింది. లక్ష కోట్ల ప్రాజె క్టు నుంచి గీ.. 25.97 టీఎంసీలు ఎత్తిపోసి గొప్పలు చెప్పుకుంటారా అంటే?! కాళేశ్వరం అనేది అక్షయపాత్ర లాంటిది. ఎంత ఆకలైతే అంతమేర కడుపు నింపుతది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన 2019 నుంచి ఈ నీటి సంవత్సరం వరకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఆశాజనకమైన వరద వచ్చింది. అందుకే, కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోయాల్సిన నీటి పరిమాణం తగ్గింది. అయితే, గత సంవత్సరం కాళేశ్వరం నుంచి ఎత్తిపోసిన ఆ 25.97 టీఎంసీలే కోట్ల టన్నుల ధాన్యపు రాశులకు ప్రాణాధారం అయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ క్రీడలోకి లాగి, ఉద్దేశపూర్వకంగా విస్మరించినందునే కేవలం 30 టీఎంసీలు తక్కువయ్యాయి. ప్రాజెక్టుల్లో ఉన్న 167 టీఎంసీలను వినియోగించినా చివరి తడులకు సాగునీరు లేక లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. నిన్నటిదాకా ధాన్యాగారంగా విరాజిల్లిన తెలంగాణ ఇప్పుడు కరువు కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నది. ఇది కాలం తెచ్చిన కరువా? కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌ను బదనాం చేయాలనే రాజకీయ దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును విస్మరించడంతో వచ్చిన కరువా? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన డిసెంబర్ నెలను వదిలేసినా, ఆ తరువాత జనవరి, ఫిబ్రవరి నెలల్లోనే మేడిగడ్డ మీదుగా 40 టీఎంసీల వరకు ప్రాణహిత జలాలు దిగువకు పోయి సముద్రంలో కలిశాయి. అందులో 25-30 టీఎంసీలను ఎత్తిపోసుకున్నా గోదావరి బేసిన్‌లో పంటలు ఎండిపోయేవి కావు.గత సంవత్సరం, ఈ ఏడాది యాసంగి సమయంలో (జనవరిలో) గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు దాదాపుగా సమానంగానే ఉన్నాయి. కేవలం ఆరు టీఎంసీల వరకు మాత్రమే తేడా ఉన్నది. కాళేశ్వరం నుంచి ఎత్తిపోసిన నీళ్లు తోడవడంతో చెరువులు నిండుగా ఉండి భూగర్భజలాలు ఎప్పటికప్పుడు రీచార్జ్ అయ్యాయి. ఇప్పుడు ఆ కాళేశ్వరం నుంచి వచ్చే నీళ్లు లోటుగా మారడంతోనే కరువు ఛాయలు అలుముకున్నాయి. ఇందుకు ఎస్సారెస్పీ ఆయకట్టే ఒక ఉదాహరణ. ఎస్సారెస్పీ, మిడ్‌మానేరు, ఎల్‌ఎండీ, ఎల్లంపల్లిలో అందుబాటులో ఉన్న నీటి నిల్వ ల్లో తాగునీటి అవసరాలను అంచనా వేసి, మిగతా నీటిని యాసంగి సాగునీటి అవసరాలకు కేటాయించడం ఆనవాయితీ. ఈ ఏడాది సైతం ఎస్సారెస్పీ స్టేజ్-1 కింద 9,65,013 ఎకరాలు ఉండగా, 8,28,297 ఎకరాలకు (3.87 లక్షల ఎకరాలకు ఆరుతడి పంటలకు, 4.41 లక్షల ఎకరాలకు తరి పంటలకు) సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దాదాపు లక్ష ఎకరాల ఆయకట్టును తగ్గించింది. ఎస్సారెస్పీ స్టేజ్-2 కింద 3,71,691 ఎకరాలు ఉండగా దాదాపు 2 లక్షల ఎకరాలకు తగ్గించింది. కడెంతోపాటు, సదర్‌మాట్ కింద క్రాప్ హాలిడేలను ప్రకటించింది. సింగూరు ప్రాజెక్టు కింద ఆయకట్టును కూడా కొంత మేర తగ్గించింది. నిజాంసాగర్, అలీసాగర్, గుత్ప ఎత్తిపోతల పథకాల కింద ఆయకట్టును పరిమితం చేసింది. అయినప్పటికీ, ఈ ఏడాది ప్రతిపాదించిన ఆయకట్టుకు సైతం ప్రభుత్వం సాగునీటిని అందించలేకపోయింది. కాకతీయ కెనాల్ పూర్తిస్థాయి నీటి ప్రవాహ సామర్థ్యం ఎనిమిది వేల క్యూసెక్కులు. నిరుడు యాసంగి పొడవునా నిండు గర్భిణిలా కాల్వ పారింది. కానీ, ఈ ఏడాది దాదాపు 15 రోజులు మాత్రమే ఏడు వేల క్యూసెక్కులను విడుదల చేయగా, మిగతా సీజన్ మొత్తంగా గరిష్ఠంగా ఆరువేల క్యూసెక్కుల పారకం మించలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

ప్రభుత్వ ఉద్దేశంతోనే అధికారులు వెనక్కి!

కాళేశ్వరం ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చిన తరువాత ఎస్సారెస్పీ జలాలను సరస్వతి, లక్ష్మీ కెనాల్, ఎల్‌ఎండీ ఎగువన ఉన్న ఆయకట్టుకు మాత్రమే పరిమితం చేశారు. ఎల్‌ఎండీ దిగువన ఉన్న ఆయకట్టు మొత్తానికి దాదాపుగా కాళేశ్వరం నుంచి ఎత్తిపోసిన జలాలనే తరలిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా ఎస్సారెస్పీ ఆయకట్టుకు దాదాపు 10 నుంచి 15 టీఎంసీలు అదనంగా అవసరమవుతాయని అధికారులు యాసంగి ఆయకట్టు ప్రతిపాదనల సందర్భంగానే అంచనా వేశారు. కాళేశ్వరం నుంచి ఎత్తిపోసుకునే వెసులుబాటు ఉన్నదనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ఆయకట్టును ప్రతిపాదించారు. కానీ, ఆచరణలో అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం మరో రకంగా ఉండటంతో అధికారులు వెనక్కి తగ్గారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ఉత్సాహం చూపారేగానీ ఎలాగైనా యాసంగిలో రైతులను గట్టెక్కిద్దాం అనే కోణంలో ఆలోచించి అధికారులకు ఆదేశాలు ఇవ్వలేదు. పాలకుల ఉద్దేశాన్ని అర్థం చేసుకున్న అధికారులు ముందున్న ముప్పును అంచనా వేసినప్పటికీ మిన్నకుండిపోయారు. కాంగ్రెస్ సర్కార్ ఈ ప్రాజెక్టుపై అనుసరించిన దుందుడుకు వ్యవహారంతో నీటి ఎత్తిపోతల అంశాన్నేకాదు ఆ ప్రాజెక్టు పేరును ఎత్తేందుకు కూడా ఎవరూ సాహసించలేదని అధికారులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. దీంతో యాసంగి అంచనాలన్నీ తలకిందులయ్యాయి. కాళేశ్వరం నుంచి 10-20 టీఎంసీలను ఎత్తిపోసినా ఈ పరిస్థితి వచ్చేది కాదని అధికారులు ప్రైవేట్ సంభాషణల్లో అంగీకరిస్తున్నారు.

రైతును ఆదుకోవాలనే సంకల్పం ఉంటే..

రాజకీయాలు వేరు, పాలన వేరు. తెలంగాణ రైతులను ఆదుకునేందుకు పాలకులు ఎవరైనా సరే, పదడుగులు ముందుకు వేయవచ్చు.ఈ నేపథ్యంలో గత డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ఎజెండాలు ఎన్నైనా ఎంచుకోవచ్చు. కానీ, తెలంగాణ రైతును ఎలా కాపాడుకోవాలనే దిశగా చిన్న ఆలోచన చేసినా వ్యవసాయం ఇంత సంక్షోభంలో పడేది కాదు. 'యాసంగిలో రైతులను గట్టెక్కిద్దాం' అని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సంకల్పం తీసుకుని ఉంటే, కచ్చితంగా ప్రాణహిత జలాలను ఎలాగైనా ఎత్తిపోసుకునేవాళ్లు.

ఆ 8.5 టీఎంసీలు ఎత్తిపోసుకుంటే..

'మేడిగడ్డ వద్ద లోపాలున్నాయి. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ చెప్తే కానీ మేం నీటిని ఎత్తిపోయం' అని కాంగ్రెస్ ప్రభుత్వం భీష్మించుకు కూర్చున్నది. ఈ ఏడాది జనవరిలో అన్నారం బరాజ్‌లో 7.52 టీఎంసీలు, సుందిల్ల బరాజ్‌లో 5.78 టీఎంసీలు ఈ రెండింటిలో కలిపి 13.3 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. ఈ రెండు బరాజ్‌ల్లో కలిపి సుమారు 8.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకునేందుకు సాంకేతికంగా అవకాశం ఉన్నదని ఇంజినీర్లు చెప్తున్నారు.



ఒకవేళ ఎనిమిదిన్నర టీఎంసీలను ఎల్లంపల్లికి తరలించుకుని, వరదకాల్వ పొడవునా ఒకటిన్నర టీఎంసీల మేర నిల్వ చేసి ఉంటే వేలాది బోర్లకు జీవం వచ్చి లక్షలాది ఎకరాల పంట గట్టున పడేది. హైదరాబాద్ తాగునీటి కోసం ఎమర్జెన్సీ మోటర్ల అవసరం ఉండేది కాదు. కేసీఆర్‌ను, కాళేశ్వరం ప్రాజెక్టును బదనాం చేయాలనే యావ తప్ప రైతులను ఆదుకుందామన్న ధ్యాస లేకపోవడం వల్లనే నేడు ఈ దుస్థితి.

తల్లడిల్లుతున్న భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి, కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోవడానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఒక ఉదాహరణగా నిలుస్తున్నది. జిల్లాలోని భీంఘణపూర్ చెరువు, గణప సముద్రం చెరువులతోపాటు కొన్ని చెరువులు మాత్రమే రైతులకు కొంత భరోసానిస్తున్నాయి. జిల్లాలో భూగర్భజల నీటి మట్టం ప్రస్తుతం 9.30 మీటర్లకు పడిపోవడం రైతాంగాన్ని కలవరపెడుతున్నది. కాటారం మండలంలో అత్యధికంగా 19.21 మీటర్లకు జలం అడుగంటిపోయింది. మహదేవ్‌పూర్ మండలంలో 13.23 మీటర్లు, మల్హర్ మండలంలో 10.01 మీటర్లకు నీటిమట్టం తగ్గిపోయింది. ఈ మూడు మండలాలు అటు మానేరుకు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సమీప మండలాలే. గోదావరికి పక్కనే ఉన్న పలిమెల మండలంలో సైతం 8.88 మీటర్ల లోతుకు జలం అడుగంటింది. దీనిని బట్టి కాళేశ్వరం ప్రాజెక్టు ఆవశ్యకత అవగతమవుతున్నది.

ఆందోళనలో రైతులు

వర్షాలు లేకపోవడం, మానేరు ఎండిపోవడం, డీబీఎం-38 కాల్వలో నీరు రాకపోవడం, బోర్లు, బావుల్లో నీరు అడుగంటిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎండిన పంటలపై ఇటీవల రేగొండ, శాయంపేట మండలాల రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. రేగొండలో మండలంలోని రేగొండ, రంగయ్యపల్లి, జగ్గయ్యపేట, సుల్తాన్‌పూర్, కొడవటంచ, వెంకటేశ్వర్లపల్లి, దామరంచ, తిరుమలగిరి తదితర గ్రామాల్లో పంటలు ఎండిపోతుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.నూతనంగా 18 బోర్లు వేశారు. 54 బావుల్లో పూటిక తీస్తున్నారు. చిట్యాల మండలం, మొగుళ్లపల్లి మండలాల్లో చలివాగు ఎండిపోవడంతో సాగునీటి సమస్య జఠిలమైంది. పక్కనే మానేరు ఎండిపోవడంతో మల్హర్, టేకుమట్ల మండల రైతులు సాగునీటికి తల్లడిల్లుతున్నారు. కాటారం, మహదేవ్‌పూర్ మండలాల్లోనూ సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి.

కాళేశ్వరం అంటేనే అది

కాళేశ్వరం ప్రాజెక్టును ఎందుకు చేపడుతున్నామనే అంశం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) మొదట్లోనే స్పష్టంగా ఉన్నది. ప్రధాన గోదావరి అంటే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు తద్వారా దిగువకు ఇన్‌ఫ్లోలు లేకపోవడం వల్ల తీవ్ర దుర్భిక్షం నెలకొంటుందని, అదే సమయంలో ప్రాణహిత నుంచి ఏడాది పొడవునా ఇన్‌ఫ్లో ఉంటున్నందునే ఈ ప్రాజెక్టు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు 2019లో అందుబాటులోకి వచ్చింది. అప్పుడే కాదు, అంతకు ముందు రెండు, మూడు సంవత్సరాల నుంచి కూడా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లోలు బాగా ఉన్నాయి. అందుకే ఎక్కువ మేర కాళేశ్వరం ప్రాజెక్టు అవసరం పడలేదు. ఇన్‌ఫ్లోలు ఉన్నప్పుడు కూడా ఎత్తిపోయడమనేది అవివేకం. అందుకే కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడు నీళ్లు అవసరమైతే అప్పుడు మాత్రమే కాళేశ్వరాన్ని వినియోగించింది. 2019 నుంచి గత సంవత్సరం వరకు ఒక్కో సంవత్సరం అవసరం మేరకు 25.97 నుంచి 61.66 టీఎంసీల వరకు నీటిని ఎత్తిపోశారు. ఈ ఏడాది అది జరగకపోవడంతోనే 90% నీటి నిల్వలు ఉన్నా, కీలకమైన 10% నీటినిల్వలు లేక చేతికొచ్చిన పంటలు ఆగమయ్యాయి.

హెచ్చరికలను పెడచెవిన పెట్టిన సర్కారు

కాళేశ్వరం ప్రాజెక్టును విస్మరిస్తే కరువు ముప్పు పొంచి ఉంటుందని, జనవరిలోనే 'నమస్తే తెలంగాణ' ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసే ప్రయత్నం చేసింది. పంటలు ఎండే ప్రమాదం ఉన్నదని, సాగునీరు అందని పరిస్థితి నెలకొన్నదని వివరిస్తూ కథనం ప్రచురించింది. ముఖ్యంగా%ౌ% 'కాళేశ్వరం ప్రాజెక్టును, కేసీఆర్‌ను బదనాం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రాణహిత జలాలను ఎత్తిపోయడం లేదు. ఈ నిర్ణయం వల్ల లక్షలాది రైతులు గోసపడతారనే చిన్న లాజిక్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మిస్సవుతున్నది' అని అప్రమత్తం చేసినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. పైపెచ్చు అంతా అవాస్తవం. కాళేశ్వరం లేకున్నా ఎస్సారెస్పీ చివరి ఆయకట్టుకు సాగునీరిస్తామంటూ ప్రగల్భాలు పలికింది. తీరా నీళ్లు ఇవ్వలేక లక్షల ఎకరాలను ఎండబెట్టింది. ఒక్క ఎస్సారెస్పీ కాలువలు, దాని కమాండ్ ఏరియాలోనే దాదాపు 10 లక్షల ఎకరాలకు సాగునీరందని పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వ అనాలోచిత చర్యలతో సాగునీటికే కాదు, తాగునీటికీ కటకట దాపురించింది.

వేసవిలోనూ పుష్కలంగా నీళ్లుండేవి

కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని మా మండలంలో వేసవిలోనూ నీళ్లుండేవి. అన్నారం, మేడిగడ్డ బరాజ్‌ల్లో నీళ్లు స్టోర్ చేయడం వల్ల వ్యవసాయ బావులు, బోర్లలో పుష్కలంగా నీళ్లుండేవి. మేం ఎక్కువగా మిర్చి పంటలే వేస్తాం. మిర్చి పంటలకు నీళ్లు ఎక్కువగా అవసరం. కేసీఆర్ హయాంలో ఏనాడూ నీటి సమస్య రాలేదు. మేడిగడ్డ బరాజ్ కుంగడంతో నీళ్లు బయటికి పంపుతున్నారు. మాకు కష్టాలు మొదలయ్యాయి. త్వరగా రిపేరు చేసి నీళ్లు స్టోరేజీ చేస్తే బాగుండు. నాకు 5 ఎకరాల భూమి ఉన్నది. మిర్చి పంట వేసిన. నీళ్లకు ఇప్పటిదాక ఇబ్బంది రాలే. బోరులో నీరు అడుగంటుతుంది. పంటకు నీళ్లు సరిపోవడంలేదు.

-తుంగల సమ్మయ్య, రైతు, మహదేవ్‌పూర్

కాఫర్‌డ్యాంలు, మట్టికట్టలు ఇవేవీ కావు. తక్కువ ఖర్చుతో తాత్కాలికమైన 'గాబ్రియన్స్' (ఇనుప వలలో బండరాళ్లు వేసి నదికి అడ్డంగా వేసేవి) వేసి జనవరి, ఫిబ్రవరి నెలల్లో ప్రాణహిత జలాలను ఎత్తిపోసుకొని ఉంటే మునుపటిలాగే తెలంగాణ పచ్చగా ఉండేది. దేవాదుల ప్రాజెక్టు విషయంలో ఇన్‌టేక్ లెవల్‌కు నీటి లభ్యత కోసం ఇదే గాబ్రియన్స్ కోసం అంచనాలు రూపొందించిన సందర్భం ఉన్నది. మనసుంటే మార్గం ఉంటుంది. మేడిగడ్డ లోపాలు, ఇతరత్రా అంశాల జోలికి వెళ్లడం లేదు. కేవలం రైతులకు సాగునీరు ఇవ్వాలనే కోణంలో ఆలోచిస్తే మాత్రం రెండు నెలలపాటు దిగువకు పోయిన నీటిలో సగం ఎత్తిపోసుకున్నా రైతుల గోస ఇలా ఉండేది కాదు.--ఒక రిటైర్డ్ సీనియర్ ఇంజినీర్ వ్యాఖ్య

# పంటల బీమాపై రైతుల్లో కానరాని అవగాహన

న్యూఢిల్లీ,ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించడంలో వారిని ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించి నప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్తితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్ధిపై వారికి సమాచారం ఉండడం లేదు. అకాలవర్షాలు, వడగళ్లు, తుఫాన్లు సంభవిస్తే జరిగే నష్టాలను పొందేలా సమగ్ర బీమా పథకం రూపొందించాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ ఇలా చేయలేకపోతున్నారు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు,విలయం సంభవించినప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పదిశాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్ర స్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయకపోవడంతోనే బీమాకు దూరమవు తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఖరారయ్యాయి. సీజన్‌కు సంబంధించి బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయాల్సి ఉంది. దీనికితోడు టమాట, మామిడి పంటలకు కూడా వాతావరణ బీమాను ప్రకటించడం వల్ల రైతులకు ఊరట కలగనుంది. పంటల వారీగా ప్రీమియం ధరలు, చెల్లించాల్సిన గడువు తేదీల వివరాలతో కూడిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు రైతులకు తెలియచేయాలి. ఎన్ని హెక్టార్లలో ఏ విధమైన పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయాలి. ఈ సీజన్‌లో అత్యధికంగా వరి, మొక్కజొన్న , పత్తి, పెసర, మినుము సాగయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో పరిస్థితి అనుభవిస్తే కానీ తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది స్పష్టం కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటల కు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. పంటరుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు ఈ బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి, పత్తి, శనగ తదితర రైతులు నష్టం సంభవించినప్పుడు ఏ విధంగా పరిహారం పొంద వచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామికవేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అందుకు మనకున్న వనరులతో ముందుకు సాగాలి. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లు తున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు. రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం కదలడం లేదు. పంటల బీమా విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకున్న వారు అవుతారు. ఇందుకు జాతీయ స్థాయిలో సమగ్ర బీమా పథకం అమలు చేయాలి.

# పోలవరం ఎప్పటికి పూర్తయ్యేనో ?

అమరావతి, పోలవరం జాతీయ ప్రాజెక్ట్కు డబ్బులు ఇచ్చిన ఆపూర్తి చేయలేదన్న విషయాన్ని ప్రధాని మోడీ కూడా బయటపెట్టారు. తగిన వ్యూహం లేకపేప్రాజెక్టును పూర్తి చేయలేక పోయారు. దీనిని పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిది. అలాగే సకాలంలో నిధులు విడుదల చేసి పూర్తి చేయాల్సి ఉంది. గత పదేళ్లుగా చంద్రబాబు, జగన్‌ల తప్పిదాల వల్ల పోలవరం పూర్తి కాకుండా పడకేసింది. ఇప్పుడు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. అయితే దీనిలో ఏవైనా అవకతవకలు లేదా నిధుల దుర్వినియోగం ఉంటే ఎపి ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. నిధుల దుబారాను అరికట్టవచ్చు. కానీ పోలవరంపై నేటికీ స్పష్టమైన విధానం లేకుండా సాగుతోంది. చంద్రబాబు హయాంలో పోలవరం నిర్మాణాలను పరిశీలించిన దాదాపు 70శాతం నిర్మాణాలు పూర్తి కావచ్చాయని ప్రకటించారు. కానీ జగగన్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఇంకా పనులు కొనసాగుతున్నాయి.కేంద్రం కూడా పర్యవేక్షణ చేయడం లేదు. జాతీయ ప్రాజెక్ట్ పోలవరం విషయంలో కేంద్రరాస్ట్ర ప్రభుత్వాలు తప్పిదాల వల్ల ప్రాజెక్ట్ ఆలస్యం కావడం, డయాఫ్రామ్ వాల్ కూలిపోవడం వంటి నిర్లక్ష్యం సరికాదు. అయితే పోలవరంపై వైసిపి,టిడిపిలు పరస్పర విమర్శలు తప్ప అసలు పనులు ఎంతమేరకు వచ్చాయన్న దానిలో స్పష్టత ఇవ్వడం లేదు. సోమవారంను పోలవారంగా భావించి సీఎం చంద్రబాబు ప్రాజెక్టు పనులు పూర్తికి శ్రీకారం చుట్టామన్నారు. కాంట్రాక్టు ఏజెన్సీలకు లక్ష్యాలను నిర్ణయించి పరుగులు పెట్టించామని అన్నారు. గ్రావిటీ ద్వారా నీరందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ మేరకు రైతులకు హామీ ఇచ్చారు. మాట నిలబెట్టుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు చెప్పారు. రాజకీయ ప్రత్యర్థులను, వారికి సహకరించే సంస్థలను ముప్పుతిప్పలు పెట్టడానికై ఆదాయపు పన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్లను విచ్చలవిడిగా వినియోగించడాన్ని చూస్తున్నాం. పోలవరం విషయంలో కూడా నిజాలు నిగ్గుతేల్చాలి. అలాగే పెరిగిన వ్యయానికి అనుగుణంగా నిధులు విడుదల చేయాల్సి ఉంది.

## మండుటెండలకు కూరగాయల ధరలు పైపైకి

హైదరాబాద్, మండు వేసవి మరింత వేడెక్కి ఎండలు భగభగమండుతున్నాయి.. ఉదయం 10గంటల నుంచి వడగాల్పులు వీస్తున్నాయి. పది నిమిషాలు రోడ్డుపై తిరిగితే నడినెత్తి చుర్రుమంటోంది. నాలుక తడారిపోతోంది.. మనిషి పరిస్థితి ఇలా ఉంటే..ఇక జంతువులు చెట్టూ చేమా పరిస్థితి చెప్పాల్సి లేదు. మార్కెట్లలో కూరగాయల ధరలు ఎండల తీరుగానే భగ్గుమంటున్నాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి..రూ. 100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులు అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. ఒక పక్క ఎండ సెగ..మరో పక్క కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ప్రజలు నిత్యం వినియోగించే టమాటా చుక్కలు చూపిస్తోంది. ఇప్పటికే మళ్లీ 45 నుంచి 50 రూపాయలకు కిలో పెరిగింది. నిత్యం వాడే ఉల్లి ధరలు మళ్లీ 25పైనే పలుకుతున్నాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. వేసవి ప్రభావం తీవ్రంగా ఉండటంతో భూమిలోని తేమ గంటల వ్యవధిలో ఆవిరవడంతో పంటలకు నీరు అందని పరిస్థితి. ఏర్పడుతోంది. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. ఎండ తీవ్రతకు,వడ గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. బీర కిలో రూ. 40కి పెరిగిపోయింది. అది రిటేల్ మార్కెట్లో 50 వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపయింది. బెండ కిలో రూ. 25 నుంచి రూ. 45కి పెరిగింది. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. టమోటా, బీర, గోరు చిక్కుడు సాగు చేసిన రైతులు అప్పు చేసి పెట్టుబడి పెట్టారు. తీరా ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో ఎండలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. ఎండ తీవ్రత కారణంగా పంట ఎండిపోయింది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. ఎండల తీవ్రత ఇదే స్థాయిలో ఉండి, వర్షాలు పడకపోతే భూగర్భ జలాలు మరింత తగ్గిపోయి పంటలు ఎండిపోతాయి. ఇప్పటికే 80 శాతం కూరగాయల పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయి. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్లకు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు. ఇలాగే ఎండలు కొనసాగితే ధరలు మరింతగా మండే ప్రమాదం కనిపిస్తోంది.

## విజయవాడలో కానరాని పచ్చదనం

విజయవాడ, వేసవి తాపం నుంచి ప్రధానంగా జనాన్ని కాపాడేది.. కాస్త నీడ మాత్రమే. విజయవాడలోని బందరు, ఏలూరు ప్రధాన రోడ్లు, జాతీయ రహదారి పక్కన ఎక్కడా ఒక్క చలువపందిరి వేసింది లేదు. దీంతో.. జనం ఎక్కడా నిలబడేందుకు సైతం కాస్త నీడ ప్రాంతం లేకపోవడంతో విలవిలలాడిపోతున్నారు. గతంలో జాతీయ రహదారి పక్కన ఉండే చెట్ల కింద కూర్చుని సేదదీరేవాళ్లు. ప్రస్తుతం వాటన్నింటినీ కొట్టేయడంతో.. పనుల కోసం వచ్చేవాళ్లు, యాచకులు, చిరువ్యాపారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. రహదారుల పొడవునా.. అక్కడక్కడా ఎండకు తాళలేక సొమ్మసిల్లి పడిపోతున్న యాచకులు కనిపిస్తున్నారు. ఇంక నగరంలోని ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద పరిస్థితి.. అత్యంత దారుణంగా ఉంటోంది. వాహనం రెండు మూడు నిమిషాలు ఆపితే.. ఎండ వేడికి వాహనదారులు డంగై పోతున్నారు. ఎండల నుంచి ప్రజలను కాపాడేందుకు.. అన్ని రకాల చర్యలూ చేపడుతున్నామంటూ ప్రకటించిన అధికారులు వాస్తవంగా చూస్తే.. కనీస ఏర్పాట్లూ చేయడం లేదు. ప్రధానంగా విజయవాడలో కనీసం చలువ పందిళ్లు సైతం.. రహదారుల పక్కన ఏర్పాటు చేయలేదు. గుంటూరులో కొన్ని ప్రాంతాల్లో అధికారులు చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. కానీ.. విజయవాడ నగరంలో ఎక్కడా ఒక్క చలువ పందిరి వేసిన దాఖలాలు లేవు. ఆకుపచ్చని గుడ్డలను ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనదారులు వేచిఉండే ప్రాంతాలకు పైన పందిళ్లలా కడుతున్నారు. జనం బయటకు రావొద్దంటూ.. ప్రకటనలు విడుదల చేస్తున్నారు. కానీ.. వస్తున్న వారిని రక్షించేందుకు ఏం చేస్తున్నారనేది ఆలోచించే నాథుడే లేడు. ఎండనుండి కాపాడేందుకు.. జనానికి ఏం అవసరమనేది గుర్తించి చేసే పరిస్థితిలేదు. విజయవాడ నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. అత్యవసర పనులపై వచ్చేవాళ్లు.. ఎండవేడికి విలవిలలాడుతూ.. ఎక్కడికక్కడ కూలబడిపోతున్నారు. రోడ్ల పక్కన.. కొన్ని స్వచ్ఛంద, వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి శిబిరాలే తప్ప.. అధికారులు చేసిన ఏర్పాట్లు లేవు. గత నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. వచ్చే ఐదు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉండబోతున్నాయని వాతావరణ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. అందుకే.. ఇప్పటికైనా అధికారులు బయటకొచ్చే జనాలను రక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా రహదారులకు ఇరువైపులా చలువ పందిళ్లు, ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, వోఆర్ఎస్ ప్యాకెట్లను పుష్కలంగా విజయవాడ నగరంలోని కనీసం ఓ 20ప్రాంతాల్లోనైనా అందరికీ కనిపించేలా అందుబాటులో ఉంచడం చేయాలి. రహదారుల పక్కన అందుబాటులో లేకపోవడంతో వేడి నుంచి ఉపశమనం కోసం.. శీతలపానీయాలపై ఆధారపడుతూ.. మరింత అనారోగ్యాల పాలవుతున్నారు. ఉచిత మంచినీటి వేసవి శిబిరాలను సైతం పెద్దఎత్తున ఎక్కడికక్కడ ఏర్పాటు చేయాలి. ఎండలు.. వచ్చే ఐదు రోజుల్లో తీవ్రంగా ఉండడంతో పాటూ.. ఎలాగూ.. జూన్ రెండో వారం వరకూ ఉంటాయి. కనీసం.. అధికారులు ఇప్పటికైనా స్పందించాల్సిన అవసరం ఉంది.

## బిజెపిలో చేరిన నటుడు శేఖర్ సుమన్

న్యూఢిల్లీ,ప్రముఖ నటుడు శేఖర్ సుమన్, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రతినిధి రాధిక ఖేర బీజేపీలో చేరారు. మంగళవారం న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో వారిద్దరికి ఆ పార్టీ నేత వినోద్ తాడ్వే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాధిక ఖేర మాట్లాడుతూ.. అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించిన అనంతరం కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలు తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో న్యాయ యాత్ర చేస్తున్న సమయంలో.. పార్టీలోని కీలక నేత సుశీల్ ఆనంద్ సుఖ్ తనతో వ్యవహరించిన తీరును వివరించారు. ఈ అంశాన్ని పార్టీలోని సీనియర్ నేతలు సచిన్ పైలెట్, జైరాం రమేష్‌కు దృష్టికి తీసుకు వెళ్లి.. ఫిర్యాదు చేశానని తెలిపారు. కానీ సుశీల్ ఆనంద్‌పై వాళ్లు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు సచిన్ పైలెట్‌కు ఫోన్ చేస్తే... తనతో మాట్లాడేందుకు ఆయన ఇష్టపడలేదన్నారు.

# అన్ని పార్టీల దృష్టి యూపి స్థానాలపైనే




లక్నో, దేశానికి అనేక మంది ప్రధాన మంత్రులను అందజేసిన రాష్ట్రంగా యూపికి పేరుంది. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ముందు ఆ రాష్ట్రంలో ఉన్న 80 ఎంపి సీట్లలో మెజార్టీ సీట్లు సాధించాలి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అతిపెద్ద రాష్ట్రంలో పెద్ద ప్రాంతీయ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలు ఈ రాష్ట్రం నుంచే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అందుకే వారు పోటీ చేసే నియోజకవర్గాలు దేశవ్యాప్తంగా విస్తృత చర్చకు, ఆసక్తికి కారణమయ్యాయి. మొత్తం 80 లోక్‌సభ స్థానాలున్న ఉత్తర్ ప్రదేశ్‌లో ముఖ్యనేతలు పోటీ చేస్తున్న నియోజకవర్గాలపై ఇప్పుడు అందిర దృష్టి ఉంది. వారణాసిలో మరోమారు ప్రధాని మోడీ పోటీచేస్తున్నారు. వయనాడ్‌లో పోటీ చేస్తున్న రాహుల్ రాయబరేలిలో కూడా పోటీకి దిగారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్న నియోజకవర్గం వారణాసి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగానే కాదు, భూమ్మీద వేల ఏళ్లుగా మనుగడలో ఉన్న చారిత్రక నగరంగానూ వారణాసి ప్రసిద్ధిగాంచింది. 2014లో మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లోని వడోదర లోక్‌సభ నియోజకవర్గంతో పాటు వ్యూహాత్మకంగా వారణాసిలోనూ పోటీ చేశారు. ఈ చర్య ఉత్తర్‌ప్రదేశ్‌లో అత్యధిక సీట్లు గెలుపొంది కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు దోహదపడింది. 2019లో మరోసారి పోటీ చేసి గెలుపొందగా, ఇప్పుడు మూడోసారి మోదీ మళ్లీ పోటీ చేస్తున్నారు. జూన్ 1న చివరి విడతలో భాగంగా పోలింగ్ జరుపుకోనున్న ఈ నియోజకవర్గంలో మోదీని మరింత భారీ మెజారిటీతో గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు శ్రమిస్తున్నాయి. మోదీని ఓడించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా జట్టుకట్టిన విపక్షాలు.. ఈ నియోజకవర్గంలోనూ ఐక్య పోరాటం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌ను గెలిపించడం కోసం ఆ పార్టీతో పాటు రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ సమాజ్‌వాదీ కూడా శ్రమిస్తోంది. అజయ్ రాయ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగానూ ఉన్న విషయం గమనార్హం. ప్రధాని మోదీ మే 14న నామినేషన్ దాఖలు చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 'అబ్‌కీ బార్ దస్ లాఖ్ పార్' అంటూ మొత్తం 10 లక్షల ఓట్లు దాటి మోదీకి పోలయ్యేలా రాజకీయ నినాదంతో బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. తద్వారా 7 లక్షలకు పైగా మెజారిటీ సాధించవచ్చన్నది వారి ఆలోచనగా కనిపిస్తోంది. 1991 నుంచి ఈ స్థానంలో బీజేపీయే గెలుపొందుతూ వస్తున్నప్పటికీ 2004లో మాత్రం ఓటమిపాలైంది. మోదీ హయంలో కాశీలో జరిగిన అభివృద్ధి, కాశీ విశ్వనాథ్ కారిడార్ ఏర్పాటు, నగరంలో మౌలిక వసతులు, విమానాశ్రయం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, ఆధునీకరణతో పాటు నగరంలో ఎక్కడికక్కడ వంతెనల నిర్మాణం గురించి కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. అయోధ్య నిర్మాణం తరవాత పరిస్థితులు బిజెపికి అనుకూలంగా మారాయి. రాహుల్ గాంధీ గత 2 దశాబ్దాలుగా పోటీ చేస్తూ వచ్చిన అమేఠీలో గత ఎన్నికల్ల స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు.. రాయ్‌బరేలికి ఆనుకుని ఉన్న ఈ నియోజకవర్గంలో ఆయన 2004 నుంచి పోటీ చేస్తూ వరుసగా 3 పర్యాయాలు గెలుపొందారు. అయితే 2019లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేతిలో ఆయన ఓడిపోయి పరాభవాన్ని ఎదుర్కొన్నారు. అయితే ఆయన కేరళలోని వాయనాడ్ స్థానం నుంచి కూడా పోటీ చేయడం, అక్కణ్నుంచి గెలుపొందడంతో కొంత ఊరట లభించింది. చివరకు అమేఠీ నుంచి తప్పుకుని, కిశోరీలాల్ శర్మకు చోటిచ్చారు. నాలుగు దశాబ్దాల తర్వాత గాంధీ-నెహ్రూ కుటుంబానికి చెందని వ్యక్తి కాంగ్రెస్ తరపున తొలిసారిగా పోటీ చేస్తున్నారు. రాహుల్ గాంధీ తనను 2019లో గెలిపించిన వాయనాడ్‌తో పాటు తన తల్లి సోనియా గాంధీ వదిలిపెట్టిన రాయ్‌బరేలి నుంచి కూడా బరిలోకి దిగారు. ప్రధాన మంత్రులను అందిస్తూ, కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రంలో రాహుల్ గాంధీ పోటీకి విముఖత వ్యక్తం చేసినప్పటికీ.. పార్టీలో ఇతర సీనియర్ నేతల ఒత్తిడి, మిత్రపక్షాల ఒత్తిడితో సేఫ్ సీటుగా పరిగణిస్తున్న రాయ్‌బరేలిని ఆయన ఎంచుకున్నారు. జన్మతః పంజాబీ అయిన కేఎల్ శర్మ.. రాహుల్ గాంధీ జాతీయ రాజకీయాల్లో బిజీగా ఉన్న సమయంలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న అమేఠీ నియోజకవర్గంలో రాహుల్ గాంధీకి ప్రతినిధిగా పనిచేశారు. అలా నియోజకవర్గ ప్రజలతో 2 దశాబ్దాల అనుబంధం ఆయనకు ఉంది. అది కలిసొచ్చి స్మృతి ఇరానీని ఓడిస్తుందా లేక రాహుల్ గాంధీకి జరిగిన పరాభవమే ఆయన కూడా ఎదుర్కోవాల్సి వస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. యూపీఏ చైర్‌పర్సన్‌గా ప్రధాని కార్యాలయాన్ని సైతం తన గుప్పిట్లో పెట్టుకుని చక్రం తిప్పిన సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గమే రాయ్ బరేలి. వయోభారం దృష్ట్యా ప్రత్యక్ష ఎన్నికలకు దూరమై, ఆమె రాజస్థాన్ నుంచి పెద్దల సభ రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర రాజధాని లఖ్‌నవూ సైతం దేశంలోని హై-ప్రొ÷ల్ నియోజకవర్గాల్లో ఒకటి. ప్రస్తుతం కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గం సుదీర్ఘకాలంగా బీజేపీకి కంచుకోటగా మారింది. 1991 నుంచి వరుసగా బీజేపీయే ఇక్కడ గెలుపొందుతూ వస్తోంది. 1991, 1996, 1998, 1999, 2004 ఎన్నికల్లో బీజేపీ అగ్రనేత అటల్ బిహారీ వాజ్‌పేయి వరుసగా గెలుపొందుతూ వచ్చారు. అలా దేశానికి ప్రధానిని అందించిన నియోజకవర్గాల్లో ఒకటిగా నిలిచిన ఈ స్థానంలో 2014, 2019 ఎన్నికల్లో వరుసగా గెలుపొందిన రాజ్‌నాథ్ సింగ్, మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్నారు.ఆయనపై సమాజ్‌వాదీ పార్టీ నుంచి రవిదాస్ మెహ్రోత్రా పోటీ చేస్తున్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పోటీ చేస్తున్న కన్నౌజ్ నియోజకవర్గం కూడా దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది. మే 13న జరగనున్న నాలుగవ విడత పోలింగ్‌లో ఈ నియోజకవర్గంలో ఎన్నికలు జరగనున్నాయి. తొలుత ఈ నియోజకవర్గం నుంచి ములాయం పరివారానికి చెందిన తేజ్ ప్రతాప్ యాదవ్ పేరును అభ్యర్థిగా ప్రకటించారు. అయితే నామినేషన్ల దాఖలుకు తేదీ సమీపించిన తర్వాత అకస్మాత్తుగా అఖిలేశ్ తెరపైకి వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. బీజేపీ ఇక్కడ సుబ్రతా పాఠక్‌ను అభ్యర్థిగా బరిలోకి దించింది. సుబ్రతా పాఠక్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో అఖిలేశ్ సతీమణి డింపుల్ యాదవ్‌ను 12,353 ఓట్ల స్వల్ప తేడాతో ఓడించగలిగారు. ఇప్పుడు అఖిలేశ్ స్వయంగా రంగంలోకి దిగడంతో పోటీ ఆసక్తికరంగా మారింది. లోక్‌సభ స్థానం యావద్దేశం దృష్టిని ఆకర్షించడానికి కారణం ఒక్కటే.. అది సమాజ్‌వాదీ వ్యవస్థాపకులు ములాయం సింగ్ యాదవ్ రెండున్నర దశాబ్దాలకు పైగా ప్రాతినిధ్యం వహించడంతో పాటు ఇప్పుడు ఆయన కోడలు డింపుల్ యాదవ్ పోటీ చేస్తుండడమే. మే 7న జరగనున్న 3వ విడత పోలింగ్‌లో ఈ నియోజకవర్గం ఉంది. ఆమెకు ప్రత్యర్థిగా భారతీయ జనతా పార్టీ నుంచి జైవీర్ సింగ్ బరిలో నిలిచారు. ఆయన ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నారు. మైన్‌పురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈసారి గెలుపు ఎవరిని వరిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. మనేకా గాంధీ పోటీ చేస్తుండడంతో సుల్తాన్‌పూర్ నియోజకవర్గం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. సోనియా గాంధీకి తోడికోడలైన మనేకా గాంధీ మోదీ సర్కారులో కేంద్ర మంత్రిగానూ పనిచేసిన విషయం తెలిసిందే. 2014లో పీలీభీత్ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందిన మనేకా గాంధీ, 2019లో సుల్తాన్‌పూర్‌కు మారారు. అప్పటి వరకు ఈ నియోజకవర్గ ఎంపీగా ఉన్న మనేకా కుమారుడు వరుణ్ గాంధీ, పీలీభీత్ నుంచి 2019లో ఎన్నికయ్యారు. అంటే తల్లీకొడుకులు తమ నియోజకవర్గాలను మార్చుకున్నారు. కానీ వరుణ్ గాంధీ వ్యవహారశైలి, సొంతపార్టీ అగ్రనాయకత్వంపై చేసిన విమర్శల కారణంగా బీజేపీ అధిష్టానం ఈసారి ఆయనకు టికెట్ నిరాకరించింది. ఈ పరిస్థితుల్లో సుల్తాన్‌పూర్‌లో మరోసారి పోటీ చేస్తున్న మనేకా గాంధీపై సమాజ్‌వాదీ పార్టీ నుంచి రాంభువల్ నిషాద్, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి ఉదయ్ రాజ్ వర్మ పోటీ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించిన ఈ నియోజకవర్గం కూడా దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నియోజకవర్గాల్లో ఒకటి. జూన్ 1న జరగనున్న చివరి విడత పోలింగ్‌లో ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి. యోగీ ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయ్యే వరకు ఆయన ఈ స్థానం నుంచి వరుసగా 5 పర్యాయాలు ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఈ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నది భోజ్‌పురి సూపర్‌స్టార్ రవి కిషన్. తెలుగువారికి 'రేసు గుర్రం' సినిమాలో విలన్ క్యారెక్టర్ మద్దాలి శివారెడ్డిగా సుపరిచితుడు. ఆయనపై పోటీగా సమాజ్‌వాదీ పార్టీ కాజల్ నిషాద్‌ను బరిలోకి దించింది. మొత్తం మీద యూపీలోని ఈ 8 నియోజకవర్గాలు దేశవ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడ ఉన్న 80 నియోజకవర్గాలు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కానున్నాయి. అయోధ్యలో రామాలయ నిర్మాణం, యూపి సిఎంగా యోగి ఉండడం మాత్రం బిజెపికి కలసివచ్చే అంశంగా చెప్పుకోవాలి.

# పోలింగ్‌కు మండుటెండల భయం



న్యూఢిల్లీ,మొదటి రెండు దశలలో ఓటింగ్ శాతం 2019 ఎన్నికల నాటికన్నా దాదాపు 5శాతం తక్కువగా ఉండటం కలవరం కలిగిస్తోంది. ఓటర్లలో, ముఖ్యంగా అధికార పార్టీకి మద్దతుదారులతో నెలకొన్న నిర్లిప్తతే అందుకు కారణంగా పరిశీలకులు భావిస్తున్నారు. ఎండలు కూడా మండిపోవడంతో ప్రజలు ఇళ్లు వదిలి రావడం లేదు. మూడో విడత మంగళవారం ప్రారంబం అయ్యింది. ఉదయం నుంచే మందకొడిగానే సాగుతోంది. దీనిని బట్టి ప్రజలు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలు÷-తోంది. ఇంతటి ఎండల్లో ఎన్నికలు నిర్వహించే బదులు మరో ప్రత్యామ్నాయ తేదీలను ఇసి సూచించి ఉంటే బాగుండేది. ఎండల కారణంగా ప్రచారంలో నేతలు కూడా అపసోపాలు పడుతున్నారు. అయితే, కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నవారు ఎట్లాగూ గెలిచే అవకాశం లేదని ఓటర్లు పోలింగ్‌కు రావడం లేదని, బిజెపి మద్దతు దారులు మాత్రం పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారని అమిత్ షా చెప్పారు. అదే నిజమైతే ప్రధాని, ఇతర నాయకులు కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శల దాడులకు దిగే అవకాశం వచ్చేడిది కాదు. మూడో దశ పోలింగ్‌కు ముందు బిజెపి అభ్యర్థులకు ప్రధాని మోడీ రాసిన బహిరంగ లేఖలో కాంగ్రెస్ తిరోగమన రాజకీయాలను ఎండగట్టాలని పిలుపిచ్చారు. తమ వైఫల్యాలు కాంగ్రెస్‌కు ఎక్కడ ప్రాణం పోస్తాయో అని ప్రధాని మోడీ ఆందోళన చెందుతున్నట్లుగా ఉంది. అలాగే ఇదే విషయంలో కాంగరెస్ కూడా ధీమాగా ఉంది. మోడీ అపసవ్య విధానాలు తమను గెలిపిస్తాయని భావిస్తున్నారు. మరో పక్క, 75 ఏళ్లలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో ఎన్నికల ప్రచారం కోసం రాజకీయ పక్షాలు ఖర్చు చేస్తున్నాయి. మితిమీరిన ఎన్నికల వ్యయం మన ప్రజాస్వామ్యం ఉనికి సవాల్‌గా మార్చే విధంగా కనిపిస్తున్నది. 2019 ఎన్నికలలో రూ. 60,000 కోట్లు ఖర్చు చేస్తే, ఈ పర్యాయం అందుకు రెట్టింపుకన్నా ఎక్కువగా రూ. 1.35 లక్షల కోట్లు ఖర్చు చేసే అవకాశం ఉందని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ పేర్కొంది. 35 ఏళ్లుగా ఎన్నికల వ్యయాన్ని మదింపు చేస్తున్న ఆయన ఈమొత్తాన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, అభ్యర్థులు, ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌తో సహా ఎన్నికలకు సంబంధించిన అన్ని ఖర్చులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగి ఉంటుందని తెలిపారు. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం కోసం ప్రచారం కోసం చేస్తున్న వ్యయంలో అందరికన్నా చాలా అత్యధికంగా చేయడం కనిపిస్తున్నది. అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) ఇటీవల జరిపిన పరిశీలన భారత దేశంలో రాజకీయ నిధులలో 'గణనీయమైన పారదర్శకత లోపాన్ని' వెల్లడిస్తుంది. 2004-05 నుండి 2022 -23 వరకు, దేశంలోని ఆరు ప్రధాన రాజకీయ పార్టీలకు సుమారు 60 శాతం విరాళాలు, మొత్తం రూ. 19,083 కోట్లు, ఎలక్టోరల్ బాండ్ల నిధులతో సహా తెలియని మూలాల నుండి వచ్చినట్లు వెల్లడైంది. అంటే మన ఎన్నికల వ్యవస్థపై పెరుగుతున్న నల్లధనం, ఆర్థిక నేరస్థుల ప్రభావం ఆందోళన కలిగిస్తున్నది. గతంలో ఏనాడూ లేని విధంగా ఈ ఎన్నికలలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒక విధంగా 'అక్రమ సంపాదనాపరులు'ను నిలబెట్టేందుకు పోటీపడ్డాయి.ఇదే సమయంలో బిజెపి 400 స్థానాలు గెలవాలని ఎందుకు కోరుకొంటున్నదనే ప్రశ్న ఆ పార్టీని ఆత్మరక్షణలో పడవేస్తుంది. పలువురు

## మూడోదశ పోలింగ్‌లో ఓటేసిన ప్రముఖులు

న్యూఢిల్లీ,సార్వత్రిక సమరంలో మూడో దశ పోలింగ్ మంగళవారం కొనసాగింది. ఈ విడతలో 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఓటింగ్ సాగింది. అత్యదికంగా బెంగాల్లో ఓటింగ్ నమోదయ్యింది. చెదురుముదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ప్రధాని మోదీ అహ్మదాబాద్‌లో ఓటేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆయన సతీమణి సోనాల్ షా, కుమారుడు, బీసీసీఐ కార్యదర్శి జైషా ఓటు హక్కు వినియోగించుకున్నారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో సీఎం భూపసేంద్రపటేల్ అందరితోపాటు లైన్లో నిల్చోగా.. గత ఏడాది బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన ఆయన కుమారుడు అనుజ్ పటేల్ వీల్‌ఛెయిర్‌లో వచ్చి ఓటేశారు. అలాగే ఆదానీ దంపతులు కూడా క్యూలో వచ్చి ఓటేశారు. మహమ్మద్‌పురా ప్రైమరీ స్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లో ఆయన ఓటేశారు. ఇవాళ దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 93 సీట్లకు మూడవ దశ లోక్‌సభ పోలింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఓటేసిన తర్వాత అదానీ మీడియాతో మాట్లాడారు. తన ఫ్యామిలీతో కలిసి ఓటింగ్‌లో పాల్గొన్నట్లు చెప్పారు. ఓటేయడం గర్వంగా ఉందన్నారు. ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్‌లో పాల్గొనాలని ఆయన కోరారు. భారత్ ప్రగతి దిశగా ముందుకు వెళ్తోందని, మరింత ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎలక్షన్ రోజుకు ఉన్న ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో జరిగే అతిపెద్ద పండుగ ఇదే అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక ఓటు శక్తివంతమైందని ఆయన తన ట్వీట్‌లో తెలిపారు. భారత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఓటును వేయాలని ఆయన కోరారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భాజపా విదిశ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబం ఓటింగ్‌లో పాల్గొంది. సినిమా ఇండస్ట్రీకి చెందిన రితేశ్ దేశ్‌ముఖ్, ఆయన భార్య జెనీలియా, ఆయన సోదరుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే ధీరజ్ దేశ్‌ముఖ్..లాతూర్‌లో ఓటేశారు. కేంద్రమంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, ప్రహ్లాద్ జోషి, జ్యోతిరాదిత్య సింధియా, జామ్‌నగర్ భాజపా ఎమ్మెల్యే రివాబా జడేజా, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ బారామతి అభ్యర్థి సుప్రియా సూలే, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కుటుంబం, ఎన్‌సీపీ-ఎస్‌సీపీ చీఫ్ శరద్ పవార్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప కుటుంబం, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బెంగాల్లో చెదురుముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది.

## మార్మోగుతున్న హైదరాబాద్ పేరు

హైదరాబాద్, ఎవరీ మాధవీలత..అన్న దగ్గర నుంచి ఇప్పుడు జాతీయస్థాయిలో ఆమె పేరు మార్మోగుతోంది. నెటిజన్లు ఆమె గురించి తెగ సర్చ్ చేస్తున్నారు. అన్నింటికీ మించి గతంలో ఎప్పుడూ లేనంతగా హైదరాబాద్ ఎఐఎం అబ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ చెమటోడుస్తున్నాడు. మొత్తంగా ఇప్పుడామె అసద్ ప్రత్యర్థి అని అర్థం అయివుంటుంది. మరో నాలుగు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల వేళ హైదరాబాద్ నుంచి బిజెపి నిలబెట్టిన మాధవీలత దేశం దృష్టిని ఆకర్షించారు. ఇక హైదరాబాద్ పార్లమెంట్ స్థానంపై బీజేపీ దృష్టి సారించింది. ఏ ఎన్నికల్లోనూ పెద్దగా పట్టించుకోని పార్టీ ఈసారి మాత్రం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు వ్యూహత్మకంగా అడుగులు వేస్తోంది. అగ్రనేతలు, కేంద్ర మంత్రులు కూడా ఇక్కడ అభ్యర్థికి మద్దతుగా ప్రచారానికి వస్తున్నారు. మజ్లిస్‌కు కంచుకోటగా నిలిచిన హైదరాబాద్ సెగ్మెంట్‌లో పాగా వేయాలనే లక్ష్యంతో వ్యూహత్మకంగా పావులు కదుపుతోంది. అందుకు అనుగుణంగా కొంత కాలంగా ఇక్కడ సేవా, ఆధ్యాత్మికంగా, ధార్మిక కార్యక్రమాలను చేపడుతున్న విరించి హాస్పిటల్స్ చైర్‌పర్సన్, లతమా ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీలత కొంపెల్లకు టికెట్ కేటాయించారు. అప్పిటి నుంచి హైదరాబాద్‌లో బిజెపి గెలుస్తుందన్న ఒక టాక్ మాత్రం వచ్చింది. ఓవైసీ కూడా గతంలో లాగా ఈ ఎన్నికను తేలికగా తీసుకోలేక పోతున్నారు. కనుకుపట్టనంతగా ప్రచారంలో సాగుతున్నారు. అత్యధికంగా మైనార్టీ ఓట్లు ఉన్న ఇక్కడ బీజేపీ విజయం సాధించడం కష్టం.. గత పది పార్లమెంట్ ఎన్నికల్లో వరుసగా విజయం సాధిస్తున్న మజ్లిస్ను ఢీకొట్టడం సాహసమే అయినప్పటికీ ఇక్కడ గెలుస్తామానే ధీమాతో బీజేపీ అభ్యర్థి అడుగులు వేస్తున్నారు. మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఎక్కువ సార్లు దాదాపు రెండు లక్షల మెజార్టీతో ఇక్కడ విజయం సాధించారు. ఇలాంటి పరిస్థితిల్లో మరొకరు ఇక్కడ విజయం సాధించడం అంత సులువు అవుతుందా? అనేది ప్రశ్నార్థకమే. మరో వైపు మజ్లిస్‌కు బద్ధ శత్రువు అయినా ఎంబీటీ కూడా బరిలో నిలువలేదు. మాధవీలత నామినేషన్ దాఖలకు కేంద్ర సమాచార ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హాజరయ్యారు. ఆమెకు మద్దతుగా బేగంబజార్‌లో నిర్వహించిన ప్రచారంలో రాజస్థాన్ రాష్ట్ర మంత్రి రాజ్‌వర్ధన్‌సింగ్ రాథోడ్ పాల్గొన్నారు. చార్మినార్ నియోజకవర్గంలో నిర్వహించే రోడ్డు షోలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొన్నారు. ఆ తరవాత ఇప్పుడు పాతబస్తీ మార్మోగుతోంది. ఎక్కడికి వెళ్లినా మాధవీలత అన్న పేరు కనిపిస్తోంది. ఇంత వరకు హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రులు పెద్దగా పాల్గొన్నది లేదు. ఈ సారి అగ్రనేతలు హైదరాబాద్‌కు వస్తుండడంతో చాలా ఉత్కంఠ నెలకొంది. అమిత్‌షా రోడ్డు షోకు భారీ స్పందన వచ్చింది. అటు అభ్యర్థి, ఇటు అగ్రనేతలు హైదరాబాద్ ఎన్నికను సవాల్‌గా తీసుకోవడంతో ఓవైసీకి కూడా కంటిమీద కునుకు పట్టడం లేదు. ఇసి కూడా ఇక్కడి బూత్‌లపై దృష్టి పెట్టడానికి ఓవైసీ తప్పు పట్టారు. అంటే ప్రతి ఒక్కరూ ఇప్పుడు హైదరాబాద్ వైపు చూస్తున్నారు. అన్నింటికీ మించి మాధవీలత హావభావాలు, సేవానిరతి, అనర్గళంగా మాట్లాడే తత్వం అన్నీ ఇప్పుడు పాతబస్తీలో ప్రచారాస్త్రంగా దూసుకుపోతున్నాయి. బీజేపీ మొదటి జాబితాలోనే ఆమె పేరును ప్రకటించడంతో మాధవీలత ప్రచారంలో దూసుకెళ్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు.గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మినహా దాదాపు అందరు సీనియర్ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. నామినేషన్‌ను దాఖలు చేయడానికి ముందు నామినేషన్ పత్రాలను భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చార్మినార్ నుంచి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలసి బ్యాండ్ మేళాలతో ఆమె అట్టహాసంగా బయల్దేరి వెళ్లారు. బోగసు ఓట్లు, పోలింగ్ బూత్‌ల్లో పోలింగ్ రోజు మజ్లిస్ అక్రమాలు పాల్పడుతుందని, వాటిని అడ్డుకుంటే ఇక్కడ విజయం సాధించడం సులువని ఆమె స్పష్టం చేస్తోంది. అలాగే మజ్లిస్ హాయంలో హైదరాబాద్ ఏం అభివృద్ధి జరగలేదని ప్రచారం చేస్తోంది. పాతబస్తీలో మజ్లిస్ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో కేంద్రం సంక్షేమ పథకాల ప్రచారాన్ని చేస్తున్నారు. ట్రిపుల్ తలాక్, మైనార్టీ వర్గాల కోసం ప్రధాని చేపట్టిన పథకాలు, విద్యార్థులకు స్కాలర్ షిప్స్, యువత ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలపై ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్నింటికి మించి ఇన్నేళ్లుగా ఓవైసీ చేసిందేమిటన్న సవాళ్లతో మాధవీలత ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు.

# తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కెసిఆర్



హైదరాబాద్, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టేశారని, ఐదేళ్ల వరకు కెసిఆర్ రుణమాఫీ చేయకపోవడంతో రైతులపై రెండింతల భారం పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత రైతు రుణమాఫీ అని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి పొందేందుకే ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని, దుబారా ఖర్చులు తగ్గిస్తామని, అవినీతికి పాల్పడం అని అన్నారు.

మంగళవారం రేవంత్ ఓ టివి చానెల్ లైవ్ లో మాట్లాడారు. కెసిఆర్ ఏమన్నా ఆయన మాటలకు విలువ లేదని, తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొ.జయశంకర్ మాత్రమేనని, కెసిఆర్ పక్కా చౌకబారు రాజకీయ నాయకుడు అని, జాతిపిత అనే పదం కెసిఆర్‌కు సూట్ కాదు అని అన్నారు. కాంగ్రెస్ కు 14 సీట్లు వస్తే ఆ గొప్పతనం కెసిఆర్‌ది అనుకుంటే తమకు అభ్యంతరం లేదు అని, ప్రతిపక్ష నేతగా కెసిఆర్‌కు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలతో బిఆర్ఎస్ కుప్పకూలిపోతుందని, ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీల మధ్య పోటీ ఉందని, పరోక్షంగా బిజెపిని గెలిపించడానికి బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లు కాంగ్రెస్ టాగంట్ అని, 100 రోజుల పరిపాలన చూసే తీర్పు ఇవ్వాలని కోరుతున్నామని, 100 రోజుల్లోనే అన్నీ అయిపోవాలంటే ఎలా? అని రేవంత్ అడిగారు. తాము అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లో కేవలం 100 రోజులు మాత్రమే తాము పరిపాలన చేశామని, డిసెంబర్ 7వ తేదీన బాధ్యతలు చేపడితే, మార్చి 17వ తేదీ నుంచి ప్రభుత్వ వ్యవస్థలన్నీ ఇసి పరిధిలోకి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారెంటీల్లో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. తెలంగాణలో చీరలు, లంగలు, బనియన్, డ్రాయర్ల భాష కొనసాగుతోంది. తెలంగాణ ప్రజలకు ఈ భాష నుంచి విముక్తి ఉందా..? లేదా..? అని సీఎం రేవంత్ రెడ్డిని మీడియా ప్రతినిధి అడిగారు. రేవంత్ స్పందిస్తూ.. ప్రాబ్లం మీ దగ్గరే ఉంది. మిమ్మల్ని ఒకరిద్దరిని జైలుకు పంపిస్తే కానీ సమస్య పరిష్కారం కాదు. ఇట్ల మాట్లాడగానే వాటిని ప్రసారం చేయకుండా బ్యాన్ చేయాలి. ఇలా మాట్లాడే వారిని చూపించడం బంద్ చేయాలి. సోషల్ రెస్పాన్సిబిలిటీ మీ మీద ఎక్కువ ఉంది. పొలిటికల్ రెస్పాన్సిబిలిటీ మాది. పొలిటికల్ యాంబీషన్స్ మాకు ఉంటాయి. సామాజిక బాధ్యత అమలు చేయాల్సినోళ్లు మీరు. అలాంటి భాష మాట్లాడే వారి ప్రసంగాలను నియంత్రించాలి లేదా నిషేధించాలి. అప్పుడే ఈ సమాజానికి బాధ తప్పుద్ది అని రేవంత్ సమాధానం ఇచ్చారు.

# సంక్షోభంలో హర్యానా సర్కార్.. షాకిచ్చిన ముగ్గురు ఇండిపెండెంట్లు

ఛండీగఢ్,లోక్‌సభ ఎన్నికల వేళ హర్యానా రాజకీయాల్లో వేగంగా పరిణామాలు మారుతున్నాయి. నాయబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కష్టాల్లో పడింది. ఇంతకాలం బీజేపీ ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న ఆరుగురు స్వతంత్ర ఎమ్మెల్యేల్లో ముగ్గురు మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు హర్యానా గవర్నర్‌కు లేఖ రాశారు.తాము లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు స్వతంత్ర ఎమ్మెల్యేలు సోంబీర్ సంగ్వాన్, రణ్‌ధీర్ గొల్లెన్, ధరమ్‌పాల్ గొండెర్ ప్రకటించారు. ఈ మేరకు వారు రోహ్‌తక్‌లో మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హూడా, హర్యానా పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ సర్కార్ విఫలమైందని, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలు తీవ్రమయ్యాయని వీరు ఆరోపించారు.

పార్టీలు మారుతున్న ఎమ్మెల్యేలు

2019లో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 40 సీట్లు గెలుచుకుంది. 10 సీట్లు గెలిచిన జన్‌నాయక్ జనతా పార్టీ(జేజేపీ), ఆరుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు, ఒక హర్యానా లోకిత్ పార్టీ ఎమ్మెల్యే మద్దతుతో ఆ పార్టీ అధికారం చేపట్టింది. ఎన్నికల సీట్ల పంపకాల్లో తేడాలు రావడంతో బీజేపీతో జేజేపీ తెగదెంపులు చేసుకుంది.ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు సైతం బీజేపీకి మద్దతు ఉపసంహరించుకున్నారు. అయితే, 10 మంది జేజేపీ ఎమ్మెల్యేల్లో ఇద్దరు బీజేపీకి మద్దతు తెలిపారు. ప్రస్తుతం 88 మంది సభ్యులున్న అసెంబ్లీలో ప్రభుత్వం కొనసాగాలంటే ప్రభుత్వానికి 45 మంది ఎమ్మెల్యేల బలం అవసరం. 40



మంది బీజేపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు జేజేపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు స్వతంత్రులు, ఒక హర్యానా లోకిత్ పార్టీ ఎమ్మెల్యే మద్దతు ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వానికి ఉంది.

ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి: కాంగ్రెస్

బీజేపీ ప్రభుత్వం మైనారిటీలో పడిపోయిందని, ఒక్క నిమిషం కూడా ముఖ్యమంత్రిగా కొనసాగే హక్కు నాయబ్ సింగ్ సైనీకి లేదని హర్యానా పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్ తెలిపారు. వెంటనే ఆయన రాజీనామా చేయాలని, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాగా, బీజేపీ ప్రభుత్వాన్ని దింపేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా కూడా ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది. జేజేపీ సెక్రటరీ జనరల్ దిగ్విజయ్ సింగ్ చౌతాలా కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హూడాతో చర్యలు జరిపారు.

# కాంగ్రెస్ ఎప్పుడూ రైతుపక్షపాతి

నిజామాబాద్, ఇచ్చిన హామీలు నెరవేర్చదని బిజెపి రుజువు చేసిందని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు కొత్తగా 400 సీట్ల నినాదం ఎత్తుకుందని అన్నారు. దీనివెనక పెద్ద మతలబు ఉందని, రిర్వేషన్లు రద్దు చేసే కుట్రలకు బిజెపి తెరతీసిందని అన్నారు. జిల్లాలో ఆయన పలు ప్రాంతాల్లో ప్రచాం చేపట్టారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా పడిందన్నారు. పంటపరిహారం నిధులు కూడా మంజూరయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరారని వారు కోరిన విధంగా తాము మార్పు చేసి చూపెడతామని త్వరలోనే నిజాం షుగర్స్ కర్మాగారాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. అధికారంలోకి వచ్చి 60 రోజుల్లోపే ఇచ్చిన హామీ మేరకు నిజాం షుగర్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిటీని వేశారని, ఆ పనిని తాము ప్రారంభించామని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమన్నారు. నిజాం షుగర్స్ కర్మాగారంపై కాంగ్రెస్ స్పష్టతతో ఉందని,గతంలో సైతం 2014, 18 సంవత్సరంలో తాము ప్రజలకు చెప్పామని, కానీ ప్రజలు నమ్మలేదని అన్నారు. అయినా ఓపిక పట్టామని, ఈ పర్యాయం ప్రజలు ఆదరించి ఓట్లు వేశారని అందుకే నిజాం షుగర్స్‌ను ప్రారంభిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలకు హామీ ఇచ్చిందని, ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిందని, రేవంత్ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం పనులను చేపడుతూ ముందుకు వెళుతున్నదని అన్నారు. కర్మాగారం ప్రారంభించాక నష్టాలు రాకుండా చూసేందుకు దిగుబడులు పెంచాలని, నాణ్యమైన విత్తనాలను తీసుకురావాలని, ఈ అంశంపై వ్యవసాయ శాఖ నిపుణులతో చర్చిస్తామన్నారు. బిఆర్ఎస్ పాలనలో గుట్టలు, కొండలు, రియల్ ఎస్టేట్ భూములకు రైతు బంధును ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి రైతుల గురించి ఏరోజు ఆలోచించలేదని, నిజాం షుగర్స్‌పై బిజెపి ఇప్పటికీ స్పందించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లక్షం, సంకల్పం ఉన్నాయని, అందువల్లే ఫ్యాక్టరీని తెరిపించడమే ప్రధాన లక్షంగా



ముందుకు వెళుతున్నామన్నారు. రైతులు అన్ని విధాలా సహకరించాలన్నారు. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగణన చేపడుతామని అన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తొలగించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. అందుకే 400 కావాలని కోరుతున్నారు. దేశంలో 90 శాతం ప్రజల హక్కులు కాలరాసేందుకు బీజేపీ కుట్రపన్నుతున్నదని విమర్శించారు. అయితే రిజర్వేషన్ల ద్వారానే ఎస్సీలు, గిరిజనులకు అవకాశాలు వచ్చాయన్నారు. దేశంలోని సంపద, వనరులు కొద్దిమంది చేతుల్లో నలిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం ప్రజలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వనరులను అన్ని వర్గాల ప్రజలకు చేరవేయడమే అసలైన రాజ్యాంగ స్ఫూర్తి అని పేర్కొన్నారు. సంపద పెంచుతాం.. పంచుతాం' ఇదే కాంగ్రెస్ నినాదమని తెలిపారు. కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇవ్వగానే బీజేపీ కుట్రలు మొదలు పెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టామన్నారు. దేశంలో అధికారంలోకి రాగానే మా ప్రభుత్వం కులగణన చేస్తుందని తెలిపారు. రిజర్వేషన్లు కాపాడుకునేందుకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ లు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని పేర్కొన్నారు.

# కేసీఆర్....కాంగ్రెస్‌ను గెలిపిస్తారా?



హైదరాబాద్,రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు. ఎప్పుడు ఏ విషయమైనా.. తెరమీదికి రావొచ్చు. ప్రత్యర్థుల ఎత్తుగడలను బట్టి.. పార్టీలు అడుగులు వేస్తుంటాయి. ఇదే అసలైన రాజకీయం. ప్రస్తుతం తెలంగాణలోనూ ఇదే జరుగుతోందని పరిశీలకులు భావిస్తున్నారు. తెలంగాణలో గత ఏడాది వరకు అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ పార్టీ.. ఇప్పుడు కుదేలైంది. ఆ పార్టీకి తీవ్ర ఇబ్బందుల్లో కూడా ఉంది. ఇది కోరి తెచ్చుకున్నదా.. రాజకీయంగా జరిగిందా? అనేది పక్కన పెడితే.. బీఆర్ ఎస్‌కు ఇబ్బందులు తప్పడం లేదు.అయితే.. ఈ ఇబ్బందుల వెనుక.. ఉన్న రాజకీయ వ్యూహాన్ని బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ గుర్తించినట్టు తెలుస్తోంది. దీంతో ఆయన తాను ఇబ్బంది పడినా.. పూర్తిగా మునిగిపోయే పరిస్థితి రాకుండా చూసుకునే ప్రయత్నంలో ముమ్మర యత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. విషయం ఏంటంటే.. కేంద్రంలోని బీజేపీ నాయకులు.. దక్షిణాదిపై దృష్టి పెట్టిన విషయం తెలిసిందే. కర్ణాటక వారికి ఫేవర్‌గా ఉంది. ఇక, ఏపీ, తమిళనాడు, కేరళలను చూసుకుంటే.. ఇక్కడ కమల వికాసం లేనట్టే. ఉన్నా.. ఒకటీ అరా మాత్రమే.దీంతో బీజేపీ నాయకులకు కీలక రాష్ట్రం తెలంగాణ. ఇక్కడ 17 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిని ఒడుపుగా దక్కించుకుంటే.. కనీసంలో కనీసం 10 చోట్లైనా పాగా వేస్తే..వారికి తిరుగు ఉండదనే లెక్క లు వేసుకుంటున్నారు. అయితే.. ఇది అంత ఈజీకాదు. దీనికి భారీ ఓటు బ్యాంకు అవసరం. ప్రస్తుతం బీజేపీకి తెలంగాణలో ఉన్న ఓటు బ్యాంకు 10-12 శాతం లోపే. ఒకటి రెండు నియోజకవర్గాల్లో మాత్రం కొంత ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే బీఆర్ ఎస్ నుంచి వలసలు ప్రోత్సహించి.. ఆ పార్టీ ఓటు బ్యాంకును దక్కించుకునే ప్రయ త్నాలు చేస్తున్నారు. 2023(గత ఏడాది) జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్‌కు 37 శాతం ఓటు బ్యాంకు దక్కింది. ప్రస్తుత ఎన్నికల్లో .. రేవంత్ రెడ్డి పాలన చూసిన తర్వాత.. బీఆర్ ఎస్‌కు ఇది తగ్గుముఖం పడు తుందనే అంటున్నారు. మొత్తంగా బీఆర్ ఎస్‌కు 22 శాతం ఓటు బ్యాంకు మించదని చెబుతున్నారు. మిగి లిన ఓటు బ్యాంకు.. ఎటు పోతుంది? అంటే.. బీజేపీ వైపు అని అందరూ భావిస్తున్నారు. ఇదే ఇప్పుడు బీఆర్ ఎస్ రాజకీయాలను వేడెక్కించింది. ఎందుకంటే.. తమ ఓటు బ్యాంకు చీలిపోయినా.. ఇష్టమే(కొన్ని కొన్ని సార్లు తప్పదు కాబట్టి). కానీ, అది బీజేపీకి మాత్రం మళ్లడానికి వీల్లేదు. ఎందుకంటే.. బీజేపీ కనుక పుంజుకుంటే.. ప్రాంతీయ పార్టీల పుట్టి మునిగిపోతోంది. ఈ విషయంలో ఇప్పటికే మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు ప్రత్యక్ష ఉదాహరణలు. ఇప్పుడు ఈ పరిస్తితి బీఆర్ ఎస్‌కు వచ్చినా..(సమీప కాలంలో) ఆశ్చర్యంలేదు. అందుకే.. బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ .. తన ఓటు బ్యాంకు చీలినా.. అది బీజేపీకి మళ్లకుండా జాగ్రత్తలు పడుతున్నారు.తమను వ్యతిరేకించే వర్గాల ఓటు బ్యాంకు.. కాంగ్రెస్‌కు మళ్లినా.. ఆ పార్టీ ప్రాంతీయ పార్టీలతో పొత్తుకు ప్రయత్నిస్తోందే తప్ప.. మొత్తంగా తుడిచి పెట్టేయాలని చూడదు. ఇదే ఇప్పుడు కేసీఆర్ ఆలోచన. తన పార్టీ ఓటు బ్యాంకును కాంగ్రెస్ చీల్చినా ఇష్టమనేది ఆయన భావన. తద్వారా పార్టీ అయితే. బతికి ఉంటుందని అనుకుంటున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# మోదీ.. హామీల అమలేదీ?..

న్యూఢిల్లీ,గత రెండు లోక్‌సభ ఎన్నికల సమయాల్లో, అధికారం చేపట్టిన తర్వాత పలు సందర్భాల్లో కేంద్రంలోని బీజేపీ అనేక హామీలు ఇచ్చింది. ప్రధానంగా 2022 నాటికి రైతులు ఆదాయం రెట్టింపు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించింది. దేశంలోని నిరుద్యోగ యువతకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని గొప్పగా చెప్పింది.విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న నల్లధనాన్ని దేశానికి వెనక్కి తీసుకొచ్చి, ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని ప్రధాని మోదీ ప్రచార సభల్లో ఊదరగొట్టారు.వీటిల్లో ఒక్కటి కూడా అమలు చేసిన పరిస్థితి లేదు.

ఆదాయం కాదు.. ఆత్మహత్యలు రెట్టింపు

ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ హయాంలో వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది. 2022 నాటికి దేశంలోని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2016 ఫిబ్రవరిలో ప్రధాని హామీ ఇచ్చారు. అయితే ఆదాయం పెరుగుదల విషయం అటుంచితే, దేశంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగాయి. 2014 నుంచి 2023 వరకు దాదాపు లక్షా 12 వేల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకొన్నారని ఎన్సీఆర్బీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పైగా అన్నదాతల నడ్డివిరిచేలా వివాదాస్పద వ్యవసాయ చట్టాలను మోదీ సర్కార్ తీసుకొచ్చింది. వీటిపై దేశవ్యాప్తంగా రైతులు ఉద్యమం చేపట్టడంతో వాటిని ఉపసంహరించుకున్నది.

20 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారా?

ఏడాదికి 2 కోట్ల చొప్పున ఉద్యోగాలు కల్పిస్తామని 2014 లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చి పదేండ్లు గడిచినా ఆ హామీ ని నిలబెట్టుకోలేదు. దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరింది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువకుల్లో దాదాపు సగం మంది ఉపాధి కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొన్నది.

నల్లధనం వెనక్కు తెచ్చారా?

విదేశీ బ్యాంకుల్లో భారతీయుల నల్లధనం భారీగా మూలుగుతున్నదని, దాన్ని వెనక్కు తీసుకొచ్చి దేశ ప్రజలకు పంచుతామని,ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షల చొప్పున జమచేస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. అయితే ఒక్కరి ఖాతాలో కూడా రూపాయైనా జమ కాలేదు. ఇది బీజేపీ చెప్పిన మరొక ఝూఠా మాట అని చెప్పొచ్చు.

బుల్లెట్ రైలు పరుగులు ఎక్కడ?

దేశంలో 2022 నాటికి బుల్లెట్ రైలును అందుబాటులోకి తీసుకొస్తామని 2018 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. జపాన్ సహకారంతో ముంబై-అహ్మదాబాద్ మధ్య ఈ రైలును నడుపుతామని ఆర్భాటంగా ప్రకటించారు. అయితే బుల్లెట్ రైలు ఇప్పటికీ పట్టాలెక్కలేదు. గడువును ప్రభుత్వం ఏటికేడు



పొడిగించుకుంటూ పోతున్నది. 2026నాటికి బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తుందని ఇటీవల రైల్వే మంత్రి పేర్కొన్నారు.

దారుణంగా దెబ్బతిన్న ఆర్థికం!

2022 నాటికి దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని మోదీ చెప్పుకొచ్చారు. అయితే కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ దారుణంగా తయారైందనే విమర్శలు వస్తున్నాయి. ద్రవ్యోల్బణంతో సామాన్యుడు అతలాకుతలం అవుతున్నాడు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావం ఇతర వస్తువులపై పడుతున్నది. మరోవైపు అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఎన్నడూ లేని విధంగా అధఃపాతాళానికి పడిపోయింది.

అందరికీ ఇండ్లు.. అందని ద్రాక్షేనా?

2022 నాటికి దేశంలో ప్రతి ఒక్కరి సొంతింటి కల సాకారం అవుతుందని 2018 జూలైలో ప్రధాని మోదీ ప్రకటించారు. అయితే పీఎం ఆవాస్ యోజన కింద ఇండ్ల నిర్మాణం నత్తనడకన సాగుతున్నది. ఈ పథకం కింద 1.2 కోట్ల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొన్న కేంద్ర ప్రభుత్వం.. అందులో విఫలమైంది. దీంతో గడువును మరోసారి పెంచింది.

24 గంటల విద్యుత్తు.. పగటి కలే

2022 నాటికి ప్రతి ఇంటికి నిరంతర విద్యుత్తు అందిస్తామని, దేశంలో చీకట్లు పారద్రోలుతామని ప్రధాని మోదీ గతంలో ప్రకటించారు. అయితే ఇచ్చిన హామీ పెండింగ్‌లోనే ఉండిపోయింది. దేశంలో ఇంకా చాలా విద్యుత్తు కనెక్షన్లు లేవు.

## తాంసిలో మంచినీటి కోసం మహిళల ఆందోళన

ఆదిలాబాద్,ఎండాకాలంతో పాటు, భూగర్భ జలాలు అడుగంటడంతో తాగు, సాగునీటి కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గుక్కెడు నీళ్ల కోసం జనం రోడ్లమీదకు వచ్చ పోరాడాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం పొన్నారి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ మహిళలు ఆందోళన చేపట్టారు.

# బీజేపీ కొంప ముంచనున్న ప్రజ్వల్ !?

బెంగళూర్ :కన్నడ నాట బీజేపీకి రెండంకెల ఎంపీలు సీట్లు దక్కుతాయని ఒక అంచనా ఉంది. మొత్తం సౌత్ ఇండియాలో బీజేపీకి పట్టుమని పది సీట్లు ఇచ్చే స్టేట్ ఏదీ లేదు. టోటల్ దక్షిణాదిలో బీజేపీకి తెలంగాణాలో కొంత హోప్స్ ఉన్నాయి. ఏపీలో కూటమి కట్టింది. కానీ బీజేపీకి రెండు ఎంపీ సీట్ల కంటే ఆశలు లేవు అని అంటున్నారు.ఇదిలా ఉండగా తమిళనాడు కేరళలలో ఈసారి బోణీ బాగుంటే ఓకే. కానీ ఎక్కువ సీట్లు కర్నాటకలో రావాలి. అక్కడ జేడీఎస్ సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ రాసలీలలు ఒకసారి బయటపడి బీజేపీకి బిగ్ ట్రబుల్ ఇస్తున్నాయి. బీజేపీకి దెబ్బేసే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి అంటున్నారు.ఇక మంగళవారం కర్నాటకలో చివరి విడత అంటే మొత్తం 28 ఎంపీ సీట్లలో మిగిలిన 14 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఫలితాలకు కోటి ఆశలు పెట్టుకున్న బీజేపీ ఇపుడు కలవరపడుతోంది. 2019 ఎన్నికల్లో ఈ 14 సీట్లకు గానూ మొత్తం సీట్లను బీజేపీ గెలుచుకుంది. కానీ ఈసారి బీజేపీని దెబ్బ కొట్టేలా ప్రజ్వల్ వ్యవహారం ఉంది.ఇదంతా జేడీఎస్ తో పొత్తు పెట్టుకోవడం వల్ల వచ్చింది. ఆ పార్టీకి బీజేపీ ఇచ్చిన ఎంపీ సీట్లు మూడే. అందులో ప్రజ్వల్ పోటీ చేస్తున్న హాసన్ ఎంపీ సీటుతో పాటు జేడీఎస్ పోటీలో ఉన్న మిగిలిన రెండింటికీ కూడా ఏప్రిల్ 26న తొలి విడత పోలింగ్ లోనే పూర్తి అయ్యాయి. అంటే ప్రజ్వల్ మీద సెక్స్ రాకెట్ ఆరోపణలు వచ్చేనాటికి ఆయన సిట్టింగ్ సీటులో కూడా జనాలు ఓటేసారు. అలా ఆయన కూడా సేఫ్.ఇక ఇపుడు రెండవ విడతలో టోటల్ సీట్లు అన్నీ బీజేపీ మాత్రమే ఒంటరిగా పోటీ చేస్తోంది. ఈ సీట్లను సోలోగా గెలుచుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్ తో ముఖాముఖీ తలపడింది. ఇక పోలింగ్ జరిగిన ఎంపీ సీట్లలో ఎక్కువ భాగం ఉత్తర సెంట్రల్ కర్నాటక ప్రాంతాలు ఉన్నాయి. అలాగే వెనకబడిన ప్రాంతం అయిన కళ్యాణ కర్నాటక ఉన్నాయి. ఇక్కడ లింగాయత్ సామాజిక వర్గానికి గట్టి పట్టు ఉంది. అలాగే చిక్కోడి, బెలగావి, బాల్కోటే, ఉత్తర కన్నడ, బీదర్, రాయచూర్,



బళ్లారి, కొప్పల, విజయపుర, కలబురిగి, దావణ గెరె, శివమొగ్గ, హావేరి, ధారవాడ నియోజకవర్గాలలో పోలింగ్ జరిగింది.దాంతో ప్రజ్వల్ ప్రభావం ఆ కోపాగ్నికి కమలం వాడిపోయే సూచనలు ఇక్కడే కనిపిస్తున్నాయని అంటున్నారు. నిజానికి ఈ తప్పు బీజేపీది కాదు, జేడీఎస్ ది. ఆ పార్టీ ముఖ్య నేత ప్రజ్వల్ ది. ఆయన బాబాయ్ కుమారస్వామి పార్టీ ప్రెసిడెంట్ గా ఉన్నారు. సొంత తండ్రి రేవణ్ణ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. ఒకవేళ తప్పు జరిగితే ఫలితం జేడీఎస్ అనుభవించాలి. కానీ చిత్రంగా జేడీఎస్ మొదటి విడత ఎన్నికలతో ఒడ్డున పడిపోయింది. పొత్తు పెట్టుకున్న పాపానికి బీజేపీ అడ్డంగా బుక్ అయింది.ఈసారి జేడీఎస్ పొత్తుతో 14 ఎంపీ సీట్లను మళ్ళీ గెలుచుకుని గత మ్యాజిక్ ని రిపీట్ చేద్దామని బీజేపీ పడుతున్న తాపత్రయం కాస్తా ప్రజ్వల్ ఎపిసోడ్ తో ఇబ్బందిలో పడింది అని అంటున్నారు. ఈ కోపాగ్ని జనంలో ఒక రేంజిలో ఉంది. వారు తమ ఓటుతో దెబ్బ తీసేది బీజేపీనే అని విశ్లేషణలు ఉన్నాయి. మరి బీజేపీకి ప్రజ్వల్ ఎంత మేరకు నష్టం చేస్తాడు అన్నది జూన్ 4న వచ్చే ఫలితం చెప్పాల్సి ఉంటుంది.

# బావ కోసం విక్టరీ వెంకటేశ ప్రచారం

ఖమ్మం, లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఖమ్మంలో విక్టరీ వెంకటేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఖమ్మం అభ్యర్థి రామసహాయం రాఘురామ్ రెడ్డి గెలుపునకు హీరో దగ్గబాటి వెంకటేష్ ప్రచారంలో పాల్గొన్నారు. ఖమ్మంలోని మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు వెంకటేష్ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటితో సహా కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. రోడ్ షోలో వేసిన బల్పంబట్టి బామ్మవల్లో పాటకు మంత్రి పొంగులేటి, హీరో విక్టరీ వెంకటేష్ స్టెప్పులేశారు.. కాంగ్రెస్ అభ్యర్థి రఘురామ్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. విక్టరీ వెంకటేష్ కూతుర్ని రఘురామ్ రెడ్డి కొడుకుకు ఇచ్చి పెళ్లి చేశారు. దీంతో ఇద్దరు వియ్యంకులవుతారు. ఈ క్రమంలోనే తన బావ గెలవాలని విక్టరీ వెంకటేష్ ఎన్నికల ప్రచారంలోకి దిగారు. మరోవైపు విక్టరీ కూతురు కూడా ప్రచారం చేస్తుంది.మామను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com